సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 272
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | ఆదివారం 28 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళతా

- డ్రగ్స్, సైబర్‌క్రైమ్ నిర్మూలనకు మరింత కృషి
- నగర ట్రాఫిక్ కంట్రోల్‌కు సమన్వయంతో కృషి
- నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): ప్రజల పక్షానే తాము ఉంటామని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు మిగతా 3 లో..

## మరణించిన వారి ఖాతాల క్లెయిమ్

- 15 రోజుల్లోగా పరిష్కారం
- బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు

ముంబయి,సెప్టెంబర్27(సాక్ష్యం): చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది. 15 రోజుల గడువులోగా 2 లో

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

- వివిధ అధికారులతో కమిషనర్ భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్ 27(సాక్ష్యం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా త్వరలో మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల 2 లో


## ఎసిబికి చిక్కిన మరో అధికారి

- టౌన్ ప్లానింగ్ అధికారి పట్టివేత

హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. అధికారాన్ని అడ్డం పెట్టు-కుని అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. ఏసీబీ అధికారులు ఎన్ని రైడ్లు చేస్తున్నా.. ఎంత మందిని పట్టుకుంటున్నా లంచాలు తీసుకుంటూనే ఉన్నారు. తాజాగా మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీలో పురపాలకలో టౌన్ ప్లానింగ్ అధికారి 2 లో

## నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.



# తమిళనాడులో ఘోరం

- నటుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట
- తొక్కిసలాట ఘటనలో 38మంది!
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



కరూర్,సెప్టెంబర్27(సాక్ష్యం): కరూర్, నామక్కల్ అనే రెండు జిల్లాల్లో విజయ్ ప్రచారం చేశారు. దీని కోసం ఆయన ఉదయం చెన్నై నుండి ఒక ప్రైవేట్ విమానంలో తిరుచ్చికి వచ్చారు. తరువాత అక్కడి నుండి రోడ్డు మార్గంలో నామక్కల్ చేరుకున్నారు. కరూర్‌లో భారీ జనసందోహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అభిమాన నాయకుడి రాక కోసం పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. అయితే ఈ ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కనీసం 38 మంది మరణించగా, డజన్ల కొద్దీ జనం గాయపడ్డారని తమిళనాడు పోలీసులు తెలిపారు. విజయ్ ప్రచారానికి పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో తొక్కిసలాట పరిస్థితి నెలకొంది. మరోవైపు మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమిళనాడు కరూర్‌లో రాజకీయ ర్యాలీ సందర్భంగా జరిగిన దురదృష్టకర ఘటన చాలా దుఃఖం కలిగిస్తుందన్నారు. ప్రియుల్ని కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి ధైర్యం లభించాలని కోరుకుంటున్నట్లు ప్రధాని ట్వీట్ చేశారు. గాయపడ్డవారికి త్వరిత నయం కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా 3 లో..

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్
- హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సీవీ ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం



హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ మిగతా 2 లో..

## స్థానిక ఎన్నికల్ని వాయిదా వేయండి.!



- రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు
- బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందికదా!
- ఇష్టారీతిన జీవో ఎలా జారీ చేస్తారు?
- రిజర్వేషన్లపై చట్టప్రకారమే ముందుకెళ్లాలి
- ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా విచారిస్తాం
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- కోర్టుల జోక్యం వద్దనుకుంటే చెప్పండి
- స్థానిక ఎన్నికలు వాయిదా వేసుకోండి
- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచన
- తదుపరి విచారణ అక్టోబరు 8కి వాయిదా
- రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్
- మరోసారి మాధవరెడ్డి హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై చట్టప్రకారమే ముందుకెళ్లాలని తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి (రెడ్డి జాగృతి) అనే వ్యక్తి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ అభినందన్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. బీసీ రిజర్వేషన్లను 27 నుంచి 42 శాతానికి పెంచారని, దీంతో మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60 శాతానికి పైగా వెళుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది మయూర్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని కోర్టుకు తెలిపారు. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతమే ఉండాలనే చట్టం తెలంగాణలో మిగతా 3 లో..

# తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయొద్దు

- నిర్లక్ష్యం చేస్తే చేస్తే మీ వేతనంలో కట్
- ఉద్యోగుల వేతనంలో కొంత చెందేలా చేస్తాం
- 10శాతం వారికి చెల్లించేలా చట్టం తెస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-1 విజేతలకు నియామక పత్రాల అందజేత



హైదరాబాద్,సెప్టెంబర్27 : తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 శాతం వారికి చెల్లించేలా చట్టం తీసుకువస్తామని గ్రూప్-1కు ఎంపికైన ఉద్యోగులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో గ్రూప్-1 విజేతలకు ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందజేశారు. మిగతా 2 లో..

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

టూరిజం కంక్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా 3 లో..

# మూసీ ఉగ్రరూపం

- ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ
- పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
- గత 30ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద
- మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన
- ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా
- ఉమమడి మెదక్‌లో భారీ వర్షాలు
- నీట మునిగిన ఏడుపాయల ఆలయం
- మంజీరా నది ఉధృతితో వరదలు

హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు-ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద మిగతా 3 లో..





# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు
- వారి సహకారంతోనే ఏటీసీ సెంటర్లు ఏర్పాటు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు

హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. మిగతా 2 లో..

## కొడంగల్ నుంచే బీఆర్‌ఎస్ జైత్రయాత్ర

- వచ్చే ఎన్నికల్లో రేవంత్ కొడంగల్‌లో పోటీ అనుమానమే
- బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురితో కేటీఆర్
- కుట్రపూరిత చర్యలతోనే ఎంజీబీఎస్ మునక
- వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు
- పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత
- మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు
- ప్రజలను ఏమార్చిన కాంగ్రెస్ పార్టీ
- రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ మాత్రమే
- బాకీకార్డులను విడుదల చేసిన కేటీఆర్, హరీష్‌రావు

హైదరాబాద్,సెప్టెంబర్ 27(సాక్ష్యం): వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ- చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2 లో..



# సంపాదకీయం

## మూసీ విశ్వరూపం!

ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ధి పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణదారులు కళ్లు తెరవాలి. మూసీని వదిలి బయటకు రావాలి.

## కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర




మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు–కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు–కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు–న్నారని మాజీ మంత్రి కేటీ–ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎ÷–లాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు–తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు–పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పె÷–ళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. మార్పు మార్పు అని ప్రజలని ఏమార్చడం తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ గ్యారెంటీ–కార్డులను ప్రతి ఇంటికి పంచారని, నేడు బాకీ కార్డులను తాము అదే ఇండ్లకు పంచుతామని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రజినీకాంత్ లాగా మాట్లాడి, ఎన్నికల తర్వాత గజినీకాంత్ లాగా రేవంత్ రెడ్డి మారిపోయారని ఎద్దేవా చేశారు. కెటిఆర్ తదితరులతో కలసి తెలంగాణ భవన్‌లో బాకీ కార్డులు విడుదల సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్ల ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ప్రజలు నిలదీయాలని సూచించారు. జయసూర్య రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అయ్యారని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ప్రారంభించిన వాటికి సిఎం రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కెసిఆర్ అమలు చేసిన పథకాలకు కటింగ్ చేస్తున్నారని, అయితే రిబ్బన్ కటింగ్ లేదంటే సంక్షేమ పథకాలకు కటింగ్ అవుతుందని ఎద్దేవా చేశారు. ఎంతసేపూ అక్రమ కేసులతో ప్రభుత్వాన్ని నడపలేవని రేవంత్ కు చురకలంటించారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకలో ప్రజలు తిరగబడ్డరని, రేవంత్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడుతుందని హెచ్చరించారు. ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని, బాకీ కార్డుతో అప్పుడు ప్రజలు మిమ్మల్ని గల్లా పట్టుకొని అడుగుతారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రశ్నిస్తామన్నారు. తాము ప్రశ్నిస్తే తమపై కేసులు పెడుతున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. ఆరు గ్యారెంటీ–లపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయొద్దు



మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గ్రూప్–1 పరీక్షలకు మూడు లక్షల మందికి పైగా పోటీ పడిగా 562 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన ఉద్యోగులెవరూ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఒకవేళ తల్లిదండ్రులను పట్టించుకోని పక్షంలో వారి వేతనంలో 10 శాతం తల్లిదండ్రులకు అందేలా చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, తాను డబ్బులు తీసుకుని గ్రూప్–1 ఉద్యోగాలు అమ్ముకున్నానని కొందరు దుష్ప్రచారం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుట్ర వెనుక కోచింగ్ సెంటర్ల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. పదేళ్లు తెలంగాణ ప్రజలు అవకాశమిస్తే బీఆర్ఎస్ నేతలు విశ్వాసఘాతకులుగా మిగిలిపోయారని ఆయన విమర్శించారు.



## మరణించిన వారి ఖాతాల క్లెయిమ్

మొదటిపేజీ తరువాయి..

సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెటిల్‌మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాంక్స్ డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది. నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ క్లాజ్‌తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్‌కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్‌బీఐ తెలిపింది. నామినీ/సర్వైవర్‌షిప్ క్లాజ్ లేని ఖాతాల విషయంలో క్లెయిముల సెటిల్‌మెంట్‌కు సరళీకృత ప్రక్రియ అవలంబించాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట పరిమితికే ఇది వర్తిస్తుందని వివరించింది. ఖాతాలో సహకార బ్యాంకులకు రూ.5 లక్షలు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షలుగా ఈ పరిమితి ఉంది. ఈ పరిమితికి మించి మొత్తం ఉంటే వారసత్వ ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువపత్రం వంటి అదనపు పత్రాలను కోరవచ్చని తెలిపింది. ఆలస్యమైతే ఇదీ పరిహారం: 15 క్యాలెండర్ దినాల్లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయకపోతే.. బ్యాంకు ఖాతా విషయంలో 4శాతం వడ్డీ రేటుకు తక్కువ కాకుండా పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్/కస్టడీలోని వస్తువుల విషయంలో.. ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ.5000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ భేటీ– అయ్యారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎ–క్సై–÷–సజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

## ఎసిబికి చిక్కిన మరో అధికారి

మొదటిపేజీ తరువాయి..

లంచం తీసుకుంటు–ండగా ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికాడు. హైదరాబాద్ ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలోని హెచ్ఎండీఏ అనుమతి ఉన్న గంగస్థాన్ వెంచర్ నిర్వాహకులు తమ పరిధి మేరకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి గేట్లు–ఏర్పాటు– చేశారు. అక్రమంగా ఏర్పాటు– చేసిన గేట్లను కూల్చివేస్తానని టౌన్ ఎ÷–లానింగ్ అధికారి రాధాకృష్ణా రెడ్డి బెదిరించారు. గోడ కూల్చకుండా ఉండడానికి బాధితుడిని రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు . దీంతో వెంచర్ నిర్వాహకులు ఒప్పందం కుదుర్చుకుని వారం రోజుల క్రితం టీ–పీవోకి లక్ష రూపాయల లంచం ఇచ్చారు. మిగతా నాలుగు లక్షల డబ్బుల కోసం బాధితుడు ఏసీబీని సంప్రదించాడు. శనివారం ఇంటి దగ్గర డబ్బులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ కోరడంతో కొంపల్లిలోని ఆయన ఇంటి దగ్గర బాధితుడి నుంచి రూ. 3 లక్షల 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎల్లంపేట్ పురపాలక సంఘం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాధాకృష్ణ రెడ్డి ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ అందుబాటు–లో లేకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యాలయానికి రావాలని కోరినట్లు– తెలిపారు. కమిషనర్ ప్రమేయం ఉందా లేదా అనేది పూర్తి విచారణ చేపట్టిన అనంతరం వెల్లడిస్తానని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆయనను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఆయన తెలిపారు.

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

మొదటిపేజీ తరువాయి..

సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు– విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు– నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యాల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ–సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుంటున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు– నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు– వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు– చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కొ ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో –ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు– స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు– చేసిన 65 ఏటీ–సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.



# స్థానిక ఎన్నికల్ని వాయిదా వేయండి.!

మొదటిపేజీ తరువాయి..

ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. నూతన జీవో వల్ల రిజర్వేషన్ల పరిమితి 67 శాతానికి చేరిందని, బీసీ రిజర్వేషన్లు 35 శాతం పెంచుతూ 2018లో జీవో ఇచ్చారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. 2018లో ఇచ్చిన జీవోను ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసిందని గుర్తుచేశారు. తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 69 శాతానికి పెంచారు కదా? అని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టి రిజర్వేషన్ పెంచారని, ప్రస్తుతం అది సుప్రీంకోర్టు విచారణలో ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది హైకోర్టుకు ధర్మాసనానికి తెలిపారు.పంచాయతీరాజ్ చట్టంలోని 285ఏను సవరిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేశారని, అసెంబ్లీ తీర్మానం ప్రస్తుతం బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశంపై జీవో ఎలా జారీ చేస్తారని హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంటే జీవో జారీ చేయొచ్చు అని ఏజీ కోర్టుకు తెలిపారు. అలా జీవో జారీ చేయొచ్చని ఏవైనా తీర్పులు ఉంటే చూపించాలని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నిర్ణయం చెప్పేందుకు తమకు రెండ్రోజుల సమయం కావాలని ఏజీ కోరగా న్యాయస్థానం అనుమతిచ్చింది. అక్టోబరు 6 వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉంటారా? అని తెలంగాణ ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను అక్టోబరు 8కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దసరా సెలవుల తర్వాత దీనిపై తమ వాదనలు వినాలని తెలంగాణ అడ్వకేట్ జనరల్ హైకోర్టును కోరారు. అప్పటి వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వమని చెప్పారు. దీంతో పూర్తిగా మీరు చెప్పినప్పుడు వింటామని జడ్జి చెప్పారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వాన్ని అడిగి చెప్తామన్న అడ్వకేట్ జనరల్ కోర్టు వారికి చెప్పారు. ఈ క్రమంలో.. నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఎన్నికల కమిషన్ను హైకోర్టు ప్రశ్నించింది. దీంతో నోటిఫికేషన్ కు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎన్నికల కమిషన్ కోర్టుకు తెలిపింది. ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని కోర్టుకు తెలిపింది. మరోవైపు.. నోటిఫికేషన్ వచ్చినా, ఈ పిటిషన్లను మెరిట్ ఆధారంగా విచారిస్తామని హై కోర్టు క్లారిటీ ఇచ్చింది.

## ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళతా

పెద్దపీట వేస్తామని అన్నారు. సైబర్ నేరాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కృషి చేస్తోందని వెల్లడించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తామని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి శివధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని ఉద్ఘాటించారు. ఇంటెలిజెన్స్‌లో ఎస్పీ స్థాయి నుంచి డీజీ స్థాయి దాకా పనిచేశానని.. తెలంగాణ రాష్ట్రంపై తనకు పూర్తి అవగాహన ఉందని వ్యాఖ్యానించారు. పోలీస్ విభాగంలో అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. డ్రగ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చాలా చర్యలు తీసుకుందని.. ఈగల్ టీమ్ కూడా చాలా స్ట్రాంగ్‌గా పనిచేస్తోందని నొక్కిచెప్పారు. డ్రగ్స్ ఒక మహమ్మారి లాగా మారిందని.. ఒక పోలీసుతోనే దీన్ని నిర్మూలన కాదని.. ప్రజల నుంచి కూడా పెద్దఎత్తున సహకారం కావాలని తెలిపారు. సైబర్ క్రైమ్ సెక్యూరిటీలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ– సమస్య దేశం మొత్తం పెద్ద సమస్యగా మారిందని చెప్పుకొచ్చారు. మన దగ్గర ఉన్నటువంటి సైబర్ సెక్యూరిటీ– బ్యూరోతో నేరాలను చాలావరకు అరికడుతున్నామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిజాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు.

## ఎంజిబిఎస్ నుంచి బస్సుల నిలిపివేత

### ఉప్పల్, జెబిఎస్, ఆరాంఘర్ నుంచి సర్వీసులు


### ఎక్స్ వేదికగా ఎండి సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్27(సాక్ష్యం): మూసీ నదికి భారీ వరద కారణంగా ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ప్రయాణికులకు సూచనలిచ్చారు. ప్రయాణికులు ఎంజీబీస్‌కు రావొద్దని పేర్కొన్నారు. ఎంబీజీఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోంది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హనుమకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయి. సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి నడుస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూలు, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయని అన్నారు. పొరపాటు–న ఎంజీబీఎస్‌కు ఎవరైనా ప్రయాణికులు వచ్చినా వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో ఉంచాం. వారిని ఆయా బోర్డింగ్ ప్రాంతాలకు లోకల్ బస్సుల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టేవరకు ఎంజీబీఎస్‌కు ఎవరూ రావొద్దని విజ్ఞప్తి అని తెలిపారు.



చాదర్‌ఘాట్, చంచల్‌గూడ, జియాగూడ, నార్సింగి, బండ్లగూడ జాగీరు వద్ద మూసీ ఉధృతి కొనసాగుతోంది. భారీ వర్షాలతో నగరంలో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. జంట జలాశయాల నుంచి మూసీకి నీటిని వదలడంతో నది పొడవునా భయాందోళనలు నెలకొన్నాయి. వరద నీటితో ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ బ్రిడ్జీలపై వరద ఉద్ధృతంగా ప్రవహించింది. ముసారాంబాగ్ నూతన పైవంతెన నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది. స్లాబు వేయడం కోసం ఏర్పాటు– చేసిన ఇనుము దిమ్మెలు, వాటి కింద వేసిన పునాదులను వరద ప్రవాహం ఊడ్చేసింది. నదికి ఇరువైపులా పలు కాలనీలు నీట మునిగాయి. అధికారులు వందలాది మందిని సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం అందించారు. మూసానగర్, శంకర్‌నగర్ బస్తీల్లోని పలు కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేయకపోవడంతో పోలీసులు బలవంతంగా వారిని బయటకు తీసుకెళ్లారు. ఈ రెండు వంతెనలపై వాహనాల రాకపోకలు పోలీసులు నిలిపేశారు. మూసారాంబాగ్ నుంచి అంబర్‌పేట వైపు వచ్చే అన్ని వాహనాలను భారత్ పెట్రోల్ పంప్ వద్ద నుంచి గోల్నాక కొత్త వంతెన వైపు మళ్లించారు. ట్రాఫిక్ హెల్ప్ లైన్ 90102 03626కి కాల్ చేయాలని హైదరాబాద్ సిటీ– సంయుక్త పోలీసు కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డెవిస్ శుక్రవారం రాత్రి తెలిపారు. రాజధానిలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు వరుణుడు తెరపినివ్వలేదు. ఎడతెగని వానతో నగరమంతా బురదమయమైంది. రహదారులపై వరద ప్రవాహం అలాగే కొనసాగింది. కూడళ్లు, లోతట్టు– ప్రాంతాల్లో నీరు నిలిచింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు చాంద్రాయణగుట్టలో 6.1సెం.మీ గరిష్ఠ వర్షపాతం నమోదైంది.

# తమిళనాడులో ఘోరం



మొదటిపేజీ తరువాయి..

మీట్ ది పీపుల్ నినాదంతో తమిళనాడు వెట్రి కాగం (టీవీకే) పార్టీ అధినేత, సినీ నటులు విజయ్.. ప్రతి శనివారం రెండు జిల్లాలను ఎంపిక చేసుకుని పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ శనివారం (సెప్టెంబర్ 27) నామక్కల్, కరూర్‌లలో పర్యటిస్తున్నారు విజయ్. అయితే, విజయ్ ప్రచార సభకు స్థల ఎంపిక, అనుమతి వ్యవహారం ప్రతివారం వివాదానికి దారి తీస్తోంది. పోలీసులు సూచించిన ప్రదేశాన్ని విజయ్ వర్గీయులు, ఆయన వర్గీయులు ఎంపిక చేసిన ప్రదేశాన్ని పోలీసులు నిరాకరిస్తూ వచ్చారు. దీంతో పర్యటన సాగేనా? అన్న చర్చ బయలు దేరింది. ఎట్టకేలకు పోలీసులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇవాళ్టి సభ జరిగింది. అయితే భారీగా వచ్చిన అభిమానులను నిర్వాహకులు నియంత్రించలేకపోవడంతో తొక్కిసలాట జరిగింది. విజయ్ తమిళనాడులో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చేస్తున్నారు. ప్రతి శనివారం ప్రచారం చేస్తుండగా, ఈరోజు ఆయన నామక్కల్‌లో ప్రచారం చేసి కరూర్‌కు వచ్చారు. కరూర్‌లోని వేలుచామిపురంలో విజయ్ కార్నర్ మీటింగ్ లో ప్రచారం చేశారు. చాలా కీలకమైన ప్రాంతంగా భావించే ఈ ప్రాంతంలో విజయ్‌ను చూడటానికి ఉదయం నుండి టీవీకే పార్టీ కార్యకర్తలు, విజయ్



అభిమానులు తరలివచ్చారు. . అసలే వీకెండ్, సాయంత్రం కావడంతో, వేలాది మంది కరూర్ లోని వేలుచామిపురంలో ఒకే చోట గుమిగూడారు. తమిళ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరో కావడంతో విజయ్‌కు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. ఆయన పార్టీ టీవీకే మీటింగ్స్ కు భారీ ఎత్తున పెద్దలతో పాటు చిన్నారులు, యువత తరలి వస్తున్నారు. ఇదివరకే విజయ్ పలు సందర్భాలలో పిల్లలు, వృద్ధులను ఇంట్లో ఉంటూ ప్రచారాన్ని చూడమని కోరారు. కానీ ఆయనను చూడటానికి చాలా మంది తరలివస్తున్నారు. వేలాది మంది ఒకేచోట గుమిగూడటంతో తొక్కిసలాట జరిగింది. దీనివల్ల చాలామంది ఊపిరాడక పలువురు ప్రాణాలు కోల్పోయారు. కొందరు కరూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనతో మొత్తం తమిళనాడు విషాదంలో మునిగిపోయింది.

కరూర్‌లో జరిగిన ఘటన నన్ను ఆందోళనకు గురిచేస్తోంది. భారీ జనసమూహం కారణంగా స్పృహ కోల్పోయి ఆసుపత్రిలో చేరిన వారికి తక్షణ చికిత్స అందించాలని మాజీ మంత్రి వి. సెంథిల్‌బాలాజీ, మంత్రి సుబ్రమణియన్, జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేశాను. సమీపంలోని తిరుచ్చి జిల్లాకు చెందిన మంత్రి అన్బిల్ మహేష్‌ను కూడా యుద్ధ ప్రాతిపదికన అవసరమైన సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించాను.

పరిస్థితిని వీలైనంత త్వరగా చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవాలని అక్కడి ఏడీజీపీతో కూడా మాట్లాడాను. వైద్యులు, పోలీసులతో ప్రజలు సహకరించాలని అభ్యర్థిస్తున్నాను" అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ట్వీట్ చేశారు. మరోవైపు పెద్ద ఎత్తున పోలీసులు, వైద్యుల సిబ్బంది ఘటన ప్రదేశంకు చేరుకుంటున్నారు. మొత్తంగా ఈ ఘటనకు కారణమైన టీవీకే పార్టీ అధినేత విజయ్ దళపతిని అరెస్ట్ చేయాలని కూడా తమిళ నాట వాదనలు విన్పిస్తున్నాయి. గతంలో తెలంగాణలో పుష్ప2 ప్రీమియర్ షో నేపథ్యంలో చోటుచేసుకున్న తొక్కిసలాట నేపథ్యంలో రేవతి అనే మహిళ మరణించడంతో దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్గా రియాక్ట్ అయ్యింది.పోలీసులు ముందస్తు అనుమతిలేకుండా వచ్చినందుకు అల్లు అర్జున్ ను అరెస్ట్ కూడా చేశారు . మరీ ఇప్పుడు ఏకంగా 40 మంది వరకు దుర్మరణంకు కారణమై, అదే విధంగా అనేక మంది ఇంకా ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో విజయ్ దళపతిని అరెస్ట్ చేయాలని డిమాండ్ లు వస్తున్నాయి.

# మూసీ ఉగ్రరూపం

మొదటిపేజీ తరువాయి..

చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో



వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి.

ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ఃూత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు–కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో



దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు– చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. సంగారెడ్డి నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ వానలకు రోడ్లన్నీ జలయమయ్యాయి. కొండాపూర్ మండలం సైదాపూర్ నుంచి అనంతసాగర్ వెళ్లే రహదారి వరద కారణంగా కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలియిపోయాయి.

ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దగ్గర మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. గర్భగుడిని ముంచెత్తి అమ్మవారి పాదాలను తాకుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆనకట్ట నుంచి 85,396 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఏడుపాయల రెండో, మూడో బ్రిడ్జి వద్ద ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం ఉంది. కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి నుంచి ఏడుపాయలకు వెళ్లే మొదటి బ్రిడ్జి వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు– చేశారు. ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి నుంచి వెళ్లాలని సూచిస్తున్నారు. ఇకపోతే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పలు వాగులు ఉప్పొంగడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. లోలెవల్ వంతెనల పైనుంచి వాగుల నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. మహాదేవపూర్ మండలం చంద్రపల్లి వాగు ఉధృతి పెరగడంతో అన్నారం, నాగపల్లి, మద్దులపల్లి, పలుగుల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాటారం మండలం దామెరకుంట గుండ్రత్ పల్లి మధ్యలో అలుగు వాగు ఉప్పొంగి రాకపోకలు నిలిచాయి. మహాదేవపూర్, కాటారం, పలిమేల, మలహార్, మహా ముత్తరం మండలలో భారీ వర్షం కురుస్తుంది.

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ– పడుతోంది. తెలంగాణలో పెట్టు–బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు–, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు.



'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ– వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ –టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ– కాదు.. ఒరిజినల్ సిటీ–. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు–బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు– తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు–బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు–బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

### బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు అడ్డుకోవద్దు

### మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

హైదరాబాద్,సెప్టెంబర్ 27(సాక్ష్యం): బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం



రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు ఎటు–వంటి నష్టం జరగదని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ– వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు– పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు

## మాజీ సర్పంచ్ అట్టూరి నాగేందర్ రెడ్డి ఫిర్యాదు

నడిగూడెం

నడిగూడెం మండలంలోని నారాయణపురం గ్రామంలో మాజీ సర్పంచ్‌పై జరిగిన వివాదంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళ్తే, సెప్టెంబర్ 25న సాయంత్రం గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్ సర్వే సమయంలో AE గారు పిలవడంతో మాజీ సర్పంచ్ అట్టూరి నాగేందర్ రెడ్డి (56) అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో మంచికంటి వెంకట్రెడ్డి (49) వచ్చి నాగేందర్ రెడ్డిని దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సమయంలో నాగేందర్ రెడ్డి భార్య అట్టూరి పుష్ప గారిని కూడా అసభ్య పదజాలంతో దూషించినట్లు, అలాగే దేవరం జయమ్మ కూడా అవమానకర పదజాలంతో దూషించి గొడవకు కారణమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఘర్షణ తీవ్రరూపం దాల్చడంతో మాజీ సర్పంచ్ అనుచరులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే వెంకట్రెడ్డి తన ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుని దాక్కున్నాడు. అనంతరం గ్రామస్తులు జోక్యం చేసుకుని గొడవను ఆపారు. మాజీ సర్పంచ్ అట్టూరి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ – "మంచికంటి వెంకట్రెడ్డి ప్రభుత్వ భూమిని ఆక్రమించి రాళ్లతో కాంపౌండ్ కట్టేశాడు. ఈ విషయాన్ని ప్రశ్నించగానే నన్ను, నా భార్యను దూషించాడు. దేవరం జయమ్మ కూడా దూషణలకు పాల్పడింది" అని ఆరోపించారు. ఈ ఘటనపై నడిగూడెం పోలీసులు CR.No.110/2025 కింద BNS సెక్షన్లు 115(2), 79, 351(2) ప్రకారం మంచికంటి వెంకట్రెడ్డి, దేవరాం జయమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నడిగూడెం SI మాట్లాడుతూ – "మాజీ సర్పంచ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. దర్యాప్తు కొనసాగుతోంది. గ్రామంలో శాంతిభద్రతలు తీసుకున్నాం" అని తెలిపారు.

# సమిష్టిగా ఉండండి..

## సమస్యలపై పోరాడండి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

ఎల్బీ నగర్, సెప్టెంబర్ 27(సాక్ష్యం): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో



సమిష్టిగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గడ్డం తదితరులు శనివారం ఎల్బీనగర్ లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కమిటీలలో కొత్తగా ఎన్నికైన సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి, ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యతను, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చి సంఘం ప్రతిష్టలను పెంచాలని ఆయన కోరారు. జిల్లా కమిటీలో ఎన్నికైన ఎల్బీ నగర్ నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం. అశోక్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోశాధికారి పర్వతాలు నంబి, సలహాదారు ఎస్. కిరణ్, గిలకత్తుల శ్రీనివాస్ గౌడ్, యాకన్న లు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ పట్నీ సెంటర్‌లో వారాహి సిల్క్స్ 4వ షోరూం గ్రాండ్ ఓపెనింగ్

సికింద్రాబాద్(సాక్ష్యం): సౌత్ ఇండియాలో పేరొందిన సారీ డెస్టినేషన్ వారాహి సిల్క్స్ ఇప్పుడు తన 4వ షోరూం పట్నీ సెంటర్, సికింద్రాబాద్ లో ప్రారంభించబోతుంది.



ఈ గ్రాండ్ ఇనాగురేషన్ సెప్టెంబర్ 27న జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హీరోయిన్ సమ్యుక్తా మెనన్ మరియు ప్రసిద్ధ యాంకర్ సుమ హాజరవుతున్నారు. వారాహి సిల్క్స్ ఓనర్ శ్రీ మనదీప్ యేచూరి మాట్లాడుతూ:



"పట్నీలో స్టోర్ ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ నవరాత్రి పండుగ సీజన్‌కి ప్రత్యేకంగా బ్రైడల్ మరియు ఫెస్టివ్ కలెక్షన్స్‌తో మా కొత్త షోరూం వస్తోంది" అన్నారు. ప్రత్యేక ఆఫర్‌గా – ₹10,000/- కంటే ఎక్కువ ధరైన ప్రతి సారీ కొనుగోలు మీద ఒక 22 క్యారెట్ల బంగారు నాణెం ఉచితం. వారాహి సిల్క్స్ తన అద్భుతమైన హ్యాండ్లూమ్, బ్రైడల్ మరియు ఫెస్టివ్ వేర్ సారీలతో కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించింది. ఇప్పుడు పట్నీ సెంటర్‌లో కొత్త షోరూం ద్వారా మరింత అందుబాటులోకి తీసుకొస్తోంది. పాట్నీ సెంటర్‌లో సెప్టెంబర్ 27న ప్రారంభమవుతున్న వారాహి సిల్క్స్‌లో బ్రైడల్ మరియు ఫెస్టివ్ కలెక్షన్‌ను చూసి ఆనందించండి.

# కాకినాడలో గోయాజ్ 17వ బ్రాంచ్ ప్రారంభం

కాకినాడ(సాక్ష్యం): డిజె టిల్లు ఫేమ్ హీరోయిన్ నేహా శెట్టి, ప్రియాంక తో కలిసి భారతదేశంలోనే అతిపెద్ద



లగ్జరీ వెండి ఆభరణాల సంస్థ గోయాజ్, కాకినాడలోని సుభాష్ రోడ్, రాజుభవన్ సమీపంలో తన 17వ బ్రాంచ్ ను ప్రారంభించారు. హీరోయిన్ నేహా శెట్టి మాట్లాడుతూ ఇక్కడ కలెక్షన్స్ చాలా బాగున్నాయి ఎంతగానో నచ్చాయి వెండి మరియు వెండి మీద బంగారం జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్, వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరిస్తోంది. ఆభరణాలు ఎపుడూ మగువలకి అలంకరణ, సంతోషని ఇస్తుంది, ఎప్పటికపుడు కొత్త డిజైన్లు, మార్కెట్ లోకి వస్తుంటాయి అన్ని రకాల శుభకార్యాలకు ఆభరణాలు ముఖ్యమని ఇపుడు మన కాకినాడలో గోయాజ్ ప్రారంభమవడం ప్రత్యేకమని తెలిపారు. సంస్థ అదినేత రవి మాట్లాడుతూ గోయాజ్ వెండి ఆభరణాల వర్గాన్ని ఆకట్టుకోవడం తో పాటు దక్షిణ భారతదేశం అంతటా వేగంగా విస్తరిస్తోంది. కాకినాడలోని మా గోయాజ్ స్టోర్ లగ్జరీ మరియు ఐశ్వర్యానికి ప్రతీక, మిమ్మల్ని ఖచ్చితంగా ఆనందపరిచే అసమానమైన సేకరణతో మరెక్కడా లేని విధంగా వెండి ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది, వేడుక ఏదైనా దాని అన్ని అవసరాలను, ఎక్కువ వెరైటీలు, మన్నిక గల ఆభరణాలను మా గోయాజ్ అందిస్తుంది, 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఇది ఎల్లప్పుడూ మీతో పాటు నిలిచి ఉండే షాపింగ్ అనుభవం అని తెలిపారు. మీ విలాసవంతమైన వెండి ఆభరణాల షాపింగ్ గమ్యస్థానం, గోయాజ్, సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 5 వరకు గొప్ప ప్రారంభ ఆఫర్‌లతో సహా విస్తృత శ్రేణి సేకరణలతో మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది. ★ రూ. 1,00,000 విలువైన వెండి ఆభరణాలను కొనుగోలు చేయండి మరియు రూ. 50,000 విలువైన వెండి ఆభరణాలను పొందండి (ఎంచుకున్న డిజైన్‌లు) ఉచితంగా ★ రూ. 50,000 విలువైన వెండి ఆభరణా





లను కొనుగోలు చేయండి మరియు రూ. 25,000 విలువైన వెండి ఆభరణాలను పొందండి (ఎంచుకున్న డిజైన్‌లు) ఉచితంగా ★ రూ. 25,000 విలువైన వెండి ఆభరణాలను కొనుగోలు చేయండి మరియు రూ. 12,500 విలువైన వెండి ఆభరణాలను (ఎంచుకున్న కార్యక్రమం డిజైన్‌లు) ఉచితంగా పొందండి గోయాజ్ భారతదేశపు అతిపెద్ద వెండి ఆభరణాల బ్రాండ్‌ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి.

# తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

**కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం**

**రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి**

**బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు, డాక్టర్ మేడారపు సుధాకర్**

పాలకుర్తి, అక్టోబర్ 27, (సాక్ష్యం న్యూస్):- తెలంగాణ ఉద్యమానికి స్పూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్న మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని అని, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులుహాే మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాహాే తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్, జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,తో కలిసి సుధాకర్ పాల్గొని మాట్లాడారు. తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉ



ద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. నేటి హుస్సేన్ సాగర్ ఒడ్డున ఆయన జలదృశ్యం పేరుతో నివాసం ఏర్పాటు చేసుకుని ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేదికగా మార్చారని, జలదృశ్యంలోనే తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని పేరిట బీసీ సంక్షేమ భవనం, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు, అతి సామాన్య కుటుంబం నుండి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం బాపూజీది అని కొనియాడారు. సహకార వ్యవస్థ బలోపేతం చేసి వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీహాఅని అన్నారు. బాపూజీహా ఘనతను భావితరాలకుహాెలిసేలా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి వరప్రసాద్, చిలుకమారి శ్రీధర్,కామారపు సునిల్, చిదురాల దేవేందర్,ఈగ శ్రీను, ఎనగందుల శ్రీనివాస్, రాపోలు రాంబాబు, వైట్ల పుండరీకుడు మార్గం సారంగపాణి, మార్గం సతీష్, పొన్నాల వీరయ్య, తదితరులుహాెయకులు పాల్గొన్నారు.

# స్థానిక రిజర్వేషన్లు ఖరారు..

## చౌటుప్పల్ మండలంలో 12 ఎంపీటీసీ,25 గ్రామపంచాయతీల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసిన ఆర్డిఓ శేఖర్ రెడ్డి

చౌటుప్పల్ సెప్టెంబర్ 27 (సాక్ష్యం): చౌటుప్పల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్లను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు ఖరారు చేశారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో వార్డుల నుంచి సర్పంచుల వరకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లను నిర్ణయించారు. మహిళా రిజర్వేషన్లు డ్రా ద్వారా నిర్ణయించారు. చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవో శేఖర్ రెడ్డి ప్రకటించారు. దీనిలో భాగంగా డి నాగారం (ఎస్సీ జనరల్),చిన్న కొండూరు (ఎస్సీ మహిళ), ఆరెగూడెం బీసీ (జనరల్), పంతంగి బీసీ (జనరల్), దండు మల్కాపురం బీసీ (జనరల్), పెద్ద కొండూరు బిసి (మహిళా), తుప్రాన్ పెట్ (బిసి మహిళా), కోయలగూడెం (ఓసి జనరల్) నేలపట్ల (ఓసి జనరల్), పీపల్ పహాడ్ (ఓసీ జనరల్),జై కేసారం (ఓసి మహిళా), లింగోటం ఓసి (మహిళ ) గా రిజర్వేషన్ల ను ప్రకటించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవో ప్రకటిస్తూ.. అల్లాపురం (బీసీ జనరల్) , అంకిరెడ్డి గూడెం (జనరల్), ఆరెగూడెం (బిసి మహిళ) , చిన్న కొండూరు (బిసి





మహిళ) , చింతలగూడెం (జనరల్) , డి నాగారం (బిసి మహిళ) , దామెర (ఎస్సీ మహిళ ) , ధర్మోజి గూడెం (ఎస్సీ జనరల్) , ఎల్లంబాయి( జనరల్ మహిళ) , గుండ్లబావి (బిసి జనరల్) , జై కేసారం (జనరల్ మహిళ) , కైతాపురం (బిసి మహిళ), కాట్రేవు (ఎస్సీ మహిళ) , కోయలగూడెం (జనరల్ మహిళ ), మల్కాపురం (బిసి మహిళ ), మందోల్లగూడెం (బిసి జనరల్) , మసీదు గూడెం (జనరల్), నేలపట్ల (జనరల్ మహిళ) , పంతంగి (ఎస్సీ మహిళ), పెద్ద కొండూరు (బిసి మహిళ) , పీపల్ పహాడ్ (బిసి జనరల్) , ఎస్ లింగోటం( జనరల్), తూప్రాన్ పేట (జనరల్ మహిళ), ఎల్లగిరి (బీసీ మహిళ) ,ఎనగంటి తండా (ఎస్టీ జనరల్), రిజర్వేషన్లను ప్రకటించారు. అనంతరం గ్రామాలకు సంబంధించి వార్డుల రిజర్వేషన్లను చౌటుప్పల్ ఎంపీడీవో ప్రకటించారు. దీనికి ముందు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, చౌటుప్పల్ ఎంపీపీ (బీసీ మహిళ) గా, జడ్పిటిసి బీసీ (మహిళ)గా రిజర్వేషన్లను ప్రకటించారు. ఇట్టి కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, వివిధ గ్రామాల పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి

ములుగు(సాక్ష్యం): కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దార్శనిక నాయకుడు మరియు



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మహోన్నత వ్యక్తి అయిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని 2025 సెప్టెంబర్ 27న ములుగులోని విశ్వవిద్యాలయ పరిపాలనా కార్యాలయంలో ఘనంగా, భక్తి భావంతో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, TJS అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ ముఖ్య అతిథిగా, అలాగే మల్కాజ్‌గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ & రిఫరెన్స్ లైబ్రేరియన్ డాక్టర్



సంగిశెట్టి శ్రీనివాస్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు , అందరూ కలిసి బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ముఖ్య అతిథి ex.MLC ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ తన ప్రసంగంలో బాపూజీని ఒక మార్గదర్శక కాంతిగా అభివర్ణిస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. బాపూజీ చూపిన అంకితభావం నుండి ప్రేరణ పొంది సమాజ హితం కోసం యువత నిస్వార్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథి డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, బాపూజీ ఆరంభ జీవితం, సవాళ్లు, ఆయన సమాజానికి చేసిన విశేష సేవలను ప్రస్తావిస్తూ, ఆయన జీవితం యావత్ తరాలకు స్ఫూర్తినిస్తుందని వివరించారు.వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి మాట్లాడుతూ, బాపూజీ నిరంతర పోరాటం, ఆయన సామాజిక న్యాయం పట్ల ఉన్న అచంచలమైన కట్టుబాటు ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు. రైతుల సాధికారత కోసం ఉద్యాన విద్య, పరిశోధన మరియు విస్తరణ సేవలను మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్టర్ డా.భగవాన్ వర్సిటీ, వర్సిటీ డీన్ చిన నాయక్ , వర్సిటీ అధికారాలు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### జన సమితి కార్యాలయంలో..

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ వాది ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలంగాణ బీసీ సమితి కన్వీనర్ జస్వంత్ కుమార్



అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున, పల్లె వినయ్, మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, బోనగిరి యాదాద్రి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దారసత్యం, నల్గొండ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ముజాహిద్, నగర నాయకులు జైపాల్ రెడ్డి, సయ్యద్ ఇస్మాయిల్, భాష, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం: జన సమితి

హైదరాబాద్(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని తీసుకువచ్చిన బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను తెలంగాణ జన సమితి



స్వాగతిస్తుందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన రిజర్వేషన్ల అమలను పకడ్బందీగా అమలు చేయడానికి అధికారులతో పాటు రాజకీయ పార్టీల నేతలు కూడా చెప్తా శుద్ధితో పనిచేయాలని కోరారు.. బీసీలలోని అన్ని కులాల వారికి ముఖ్యంగా ఎంబిసిలకు కూడా ఈ రిజర్వేషన్లను అందే విధంగా ఆయా రాజకీయ పార్టీల నేతలు చూడాల్సిన బాధ్యత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా కొంతమంది కుట్రలు చేస్తున్నారని, అలాంటివారు బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని నరసయ్య హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, బీసీ జన సమితి రాష్ట్ర కన్వీనర్ ఎస్ జస్వంత్ కుమార్, మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, జన సమితి నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, గోపాల్ రెడ్డి, ముజాహిద్, దేశపాక శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ దుర్గా మాత మండపం వద్ద
## ప్రత్యేక పూజలు నిర్వహించిన వాకిటి



**వలిగొండ/ సెప్టెంబర్ 27 (సాక్ష్యం)**బీ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బెస్ట్ బాయ్స్ యూత్ అసోసియేషన్ నెలకొల్పిన శ్రీ దుర్గా మాత మండపంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలంతా దుర్గామాత కృపాకటాక్షములతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యూత్ అసోసియేషన్ సభ్యులు అడగగానే శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గామాత పూజా సామాగ్రిని తన సొంత ఖర్చులతో ఇచ్చినందుకు వాకిటి పద్మా అనంతరెడ్డికి ప్రత్యేక కృత కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, కొడితాల కర్ణాకర్, బుర్ర శ్రీశైలం, దామెర అంజయ్య, మాటూరి మొగులయ్య, క్యాదరి నరేష్, బాసాని శ్రీనివాస్, జినుకల బాలనరసింహ, పోలెపాక నరసింహ, నల్ల నవీన్, మర్రి ముత్యాలు, ఆకుల మచ్చి, భోగారం ఎల్లయ్య, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర సమరయోధుడు షాహిద్
## భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి




**వలిగొండ సెప్టెంబర్ 27 (సాక్ష్యం):** స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చచాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడ సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించి పరాయి దేశ పాలనను సహించని విప్లవ యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్లమెంటుపై దాడి చేసి తెల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాడిన నిప్పు కనం భగత్ సింగ్ అని, వారి యొక్క పోరాట చరిత్ర,ఆయన యొక్క జీవిత చరిత్ర బావి తరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం పాఠ్యాంశాలలో చేర్చాలని, వారి సేవలను గుర్తించి వెంటనే భారత రత్న అవార్డు ఇవ్వాలని అన్నారు. నేటి యువత భగత్ సింగ్ స్ఫూర్తి తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ద్యానబోయిన యాదగిరి, నాయకులు అనగంటి గణేష్, తుర్కపల్లి సాయి,బుగ్గ ఉదయ్,సాయి, భోనగిరి సాయి, నరేష్, ఉదయ్ అఖిల్తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు
చైర్మన్ నీలా సత్యనారాయణ






**కోదాడ సెప్టెంబర్ 27 (సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ నీలా సత్యనారాయణ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బతుకమ్మ ఉత్సవాలలో అమ్మవారు రూపాలైనటువంటి తొమ్మిది అవతారాలను విద్యార్థినులు ధరించి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. విద్యార్థినులు స్వయంగా బతుకమ్మ లను పేర్చడం, తెలంగాణ సంస్కృతి కి నిదర్శనం అని,ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా అభినందించడం జరిగింది. బతుకమ్మ ఆట -పాట లతో కళాశాల ప్రాంగణం మర్మోగినది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి కి ప్రతీకైన బతుకమ్మ ను విద్యార్థి నులు స్వయంగా పేర్చి, స్త్రీల ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, వివిధ విభగాదిపతులు, అధ్యాపకులు విద్యార్థి నులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**కోదాడ సెప్టెంబర్ 27 (సాక్ష్యం)** స్థానిక ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను చైర్మన్ పందిరి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ అంటే జీవితాన్ని ఆహ్వానించడం అని, ఈ పండుగను పార్వతీదేవిని పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, పంటల కోసం జరుపుకునే పండుగ అని, బతుకమ్మను తెలంగాణలో తొమ్మిది రోజులు జరుపుకుంటారని అన్నారు. బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముకుందాపురం మాజీ సర్పంచ్ పందిరి కళావతి,యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు, ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు ఐనుద్దీన్ సునీత, మణి, వినీత, మమత,ప్రశాంతి, విజయ భాస్కర్, గోపి, రమేష్,ఆఫీస్ సిబ్బంది బ్రహ్మం, రామ్ సింగ్, పద్మ, విజయ ,మేరీ, రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

### వ్యవసాయ మార్కెట్ కార్మికులకు దుస్తులు
## పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 (సాక్ష్యం)** చౌటుప్పల్ మార్కెట్ యార్డు లో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదగా మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులైన హమాలీలు, దడవాయి, చాటవాల కు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు సేవలు అందిస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వారికి దుస్తులు పంపిణీ చేయడం ఆనందాన్ని కలగజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్లు మహమ్మద్ గౌస్ ఖాన్, చిమ్మల వెంకట్ రెడ్డి, సుర్వి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం
– వరంగల్ ఎంపీ డా కడియం కావ్య



**హన్మకొండ సెప్టెంబర్ 27 ( సాక్ష్యం న్యూస్ ) :** స్వాతంత్ర్య, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకమని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రముఖ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర్య, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. దేశానికి బాపూజీ మహాత్మా గాంధీ అని, తెలంగాణ కు బాపూజీ కొండా లక్ష్మణ్ అని కొనియాడారు. ఎన్నో దశాబ్దాల తరువాత బీసీ కులగణనకు రాష్ట్రంలో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదించిందన్నారు. బీసీలకు ప్రభుత్వం ఎలాంటి ఉందని, ప్రభుత్వానికి అండగా బీసీలు అండగా నిలవాలన్నారు. బీసి భవన్, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కు ప్రతిపాదనలిస్తే ఎమ్మెల్యే తో కలిసి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఇతర శాఖల అధికారులతో పాటు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చంద మల్లయ్య, నాయకులు గడ్డం కేశవమూర్తి, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖరారైన వరంగల్ జిల్లా జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లు



**వరంగల్ ( సాక్ష్యం న్యూస్ -) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జానాభా ప్రతిపాదికన జిల్లాలోని 11 జడ్పీటీసీ మరియు 11 ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేసి కేటాయించిన రిజర్వేషన్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రకటించారు. జడ్పీటీసీ 11 స్థానాలకు గాను జనరల్ 1, జనరల్ మహిళ 1, బీసీ జనరల్ 3, బిసి మహిళ 2 స్థానాలు, ఎస్సి జనరల్ 1, ఎస్సి మహిళ 1, ఎస్టీ జనరల్ 1, మహిళ 1 గా జడ్పీటీసీ స్థానాలు ఖరారు చేశారు. జిల్లాలో జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లు వివరాలు ఇలా ఉన్నాయి : నర్సంపేట ఎస్టీ మహిళ , ఖానాపూర్ ఎస్టీ జనరల్ ,వర్ధన్నపేట ఎస్.సి మహిళ జనరల్ , గీసుకొండ ఎస్.సి జనరల్ , నల్లబెల్లి బిసి జనరల్ , నెక్కొండ బిసి జనరల్ , రాయపర్తి బీసీ మహిళ , సంగెం బీసీ మహిళ ,పర్వతగిరి బీసీ జనరల్ , దుగ్గొండి జనరల్ , చెన్నారావుపేట జనరల్ మహిళ , ఎంపీపీ స్థానాలు : నర్సంపేట ఎంపీపీ రిజర్వేషన్ ఎస్టీ జనరల్ , ఖానాపురం ఎస్టీ మహిళ , వర్ధన్నపేట గీసుకొండ ఎస్.సి మహిళ , దుగ్గొండి జనరల్ , నల్లబెల్లి బీసీ జనరల్ , నెక్కొండ బీసీ మహిళ , సంగెం బీసీ జనరల్ , పర్వతగిరి బీసీ జనరల్ , రాయపర్తి బీసీ మహిళ , చెన్నారవుపేట జనరల్ మహిళ , గా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు



**చిట్యాల సెప్టెంబర్ 27(సాక్ష్యం)** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా పసుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. బెల్లం పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. ఉత్సవాల నిర్వహణకు చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన దుబ్బాక అమరేందర్ రెడ్డి విరాళాన్ని అందజేశారు. శనివారం అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ఆయనకు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు. గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆశీర్వచనం అందజేశారు. అలాగే హెచ్.పీ గ్యాస్ డీలర్ గోవర్ధన్, నరేంద్ర ఎలక్ట్రికల్స్ అధినేత వలకీర్తి రమేష్, నరేష్ దంపతులను ఆలయ కమిటీ సత్కరించింది. మహిళలు హాజరై కుంకుమార్చనలు చేశారు. సహా అర్చకులు దుర్గేష్ శర్మ,గోవింద్ శర్మ,శుభం,సూరజ్,సేవకులు రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, కుమ్మరి దేవి,తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వికలాంగులకు సన్మానం
హాజరైన జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి





**కోదాడ సెప్టెంబర్ 27 (సాక్ష్యం)** ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదినాన్ని పురస్కరించుకొని, సేవా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం కోదాడ పట్టణంలో తేజ స్కూలులో వికలాంగుల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి హాజరై, దివ్యాంగులకు శాలువ కప్పి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మానవత్వం అంటే ప్రతి ఒక్కరిని సమానంగా చూడటమని, మోదీ గారు ఎల్లప్పుడూ దివ్యాంగులను, వికలాంగులు అని కాకుండా, ప్రత్యేకమైన శక్తులు కలిగిన వారు అని గౌరవంగా 'దివ్యాంగులు' అని సంబోధిస్తారని అన్నారు. సేవా పక్వాడ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్ రావు, కోకన్వీనర్ జిల్లా జనార్ధన్, కోదాడ పట్టణ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, కనగల నారాయణ, ఓరుగంటి పురుషోత్తం, చిల్కూరు శ్రీనివాస్,విజయ భాస్కర్ రెడ్డి, సుంకర లింగారెడ్డి, కాటూరి శేషగిరి, శోభా, పాపయ్య గౌడ్, వంగాల పిచ్చయ్య దేవునూరి లక్ష్మి, దివ్యాంగులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాత సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం
– అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్







**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపాలిటీ తాళ్ల సింగారం గ్రామంలోని దుర్గమ్మ గడ్డలో దుర్గా దేవి శరన్నవరాత్రిహో ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుర్గమ్మ సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నాతోటి ప్రారంభించిన ఉత్సాహ కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, సుర్వి మహేష్, బాతరాజు నగేష్, బొంగు రాజు, బొంగు నగేష్, బత్తుల రాజు, గోపగోని వెంకటేష్ గౌడ్,నల్ల గణేష్, బొంగు వెంకటేష్, ఉష్కాగుల సురేష్, నల్ల అంజయ్య, వెంకటేష్,గ్రామ పెద్దలు, భవాని మాలాదారులు, కమిటి నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### చౌటుప్పల్‌లో రామ్ రాజ్ కాటన్ షోరూంను
## ప్రారంభించిన పీఠాధిపతి నందగిరి స్వామి







**చౌటుప్పల్ సెప్టెంబర్ 27 (సాక్ష్యం)**చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన రామ్ రాజ్ కాటన్ షోరూంను శనివారం వేద భారతి పీఠం పీఠాధిపతి నందగిరి స్వామి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రామ్ రాజ్ కాటన్ పరిశ్రమలు క్లాత్ పరిశ్రమల్లో ప్రత్యేకతను చాటుతున్నాయని అన్నారు. చౌటుప్పల్‌లో ప్రారంభమైన షోరూమ్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## నార్మల్ డైరెక్టర్‌గా కర్నాటి జయశ్రీ



**చిట్యాల సెప్టెంబర్ 27(సాక్ష్యం)** నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం డైరెక్టర్ గా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి జయశ్రీ ఉప్పల వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. నార్మల్ డైరెక్టర్ పదవి కోసం శనివారం నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున జయశ్రీ పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యలను పరిష్కరించి, నార్మల్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

### భారతీయ హిందూ
## పరిషత్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

**సాక్ష్యం ప్రతినిధి. వరంగల్** భారతీయ హిందూ పరిషత్ అంతర్రాష్ట్రీయ సంఘటన్ గో రక్ష దళ్. పవనేష్ మహారాజ్ స్థాపికులు మరియు జాతీయ అధ్యక్షుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోల శివరామకృష్ణ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు వరంగల్ గుజరాత్ సమాజ్ గిర్మాజిపేట్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 28 డివిజన్ కార్పొరేటర్ గందె నవీన్ కల్పన ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ మాట్లాడుతూ మున్ముందు మరి ఎన్నో ధర్మ కార్యక్రమాలు జరుపుతానని, సమాజాభివృద్ధి కోసం పాటుపడ్తానని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు. గంప శ్రవణ్ కుమార్, సీనియర్ ఉపాధ్యక్షులు డికేష్ వర్మ ఉపాధ్యక్షులు పెళ్లూరి సాయి కృష్ణ, మరియు ఆరెల్లి రమేష్. కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### స్వామికి డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారం

తిరుమల,సెప్టెంబర్27(సాక్ష్యం): శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు-, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది.



ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరుమంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గరుడ సేవకు శ్రీవిల్లి పుత్తూరు మాలలు

### మాడవీధులగుండా ఊరేగింపుగా చేరిక

తిరుమల,సెప్టెంబర్27(సాక్ష్యం): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు శనివారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.ఆండాళ్ మాల - మాల అని కూడా పిలువబడే రెండు శిఖామణి దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు. శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్ప-కైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ మారియప్పన్, ఈవో చక్కరై అమ్మాళ్ శ్రీవారి ఆలయ డిప్యూటీ-ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రమేష్ రంగరాజన్, తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో కాఫీ రగడ

అమరావతి,సెప్టెంబర్ 27(సాక్ష్యం): ఏపీ శాసనమండలి సమావేశాల్లో కాఫీ విషయంలో రగడ చోటు చేసుకుంది. మండలిలో ఇచ్చే కాఫీకి, అసెంబ్లీలో ఇచ్చే కాఫీకి తేడా ఉంటోందని మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనసభలో, మండలిలో ఒకే రకమైన కాఫీ, భోజనాలు లేవంటూ వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. దీనిపై శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఎక్కడా లేదని వివరణ ఇచ్చారు.ఎక్కడైనా చిన్న పొరపాట్లు జరిగితే పునరావృతం కాకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అయినప్పటికీ వైసీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. ఈ విషయంపై సభలో చర్చ జరపాలంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పట్టుబడుతూ సభను స్తంభింపచేశారు.

సభలో తీవ్రమైన గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. ఇదిలా ఉండగా... శనివారం ఉదయం శాసన మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ మొదలవగా ఛైర్మన్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అయితే వైసీపీ సభ్యుల ఆందోళనతో ప్రశ్నోత్తరాలకు అంతరాయం ఏర్పడింది. ఛైర్మన్‌కు గౌరవం ఇవ్వాలంటూ వైసీపీ ఆందోళనకు దిగింది. ఛైర్మన్‌కు అవమానం అంటూ వైసీపీ సభ్యులు నల్ల కండువాలతో సభకు వచ్చారు .

# పర్యాటకంతో ఎన్నో దేశాలు అభివృద్ధి

**మనదేశంలో ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రాలు**

**ఎపిలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం**

**పర్యాటకం గేమ్ ఛేంజర్ అన్న సిఎం చంద్రబాబు**

విజయవాడ,సెప్టెంబర్27(సాక్ష్యం): ప్రస్తుతం కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలో టూరిజం కీలకంగా మారిందని, టూరిజాన్ని నమ్ముకునే అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టూరిజం వల్ల ఏజెన్సీలోనూ అనేక మంది ఉపాధి పొందుతున్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం.. ఇది గేమ్ ఛేంజర్. పర్యాటక ప్రాజెక్టులకు ప్రత్యేక ప్యాకేజీలు, రాయితీలు ఇస్తున్నామని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ సదస్సులో సీఎం మాట్లాడారు. మా చిన్నప్పుడు గుడికి వెళ్లడమే టూరిజం అనుకునేవాళ్లం. పర్యాటకం విషయంలో ప్రజల ఆలోచనలు మారాయి. ఆ ఇజం.. ఈ ఇజం లేదు.. ఇప్పుడు ప్రతిచోటా టూరిజం. ప్రపంచంలో ఎక్కువ మంది టూరిస్టులు భారత్ నుంచే వెళ్తున్నారు. మన దేశంలో ఉన్న పర్యాటక కేంద్రాలు ప్రపంచంలో మరెక్కడా లేవు. దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తే చాలు.. వివిధ రకాల ఆదాయం వస్తుంది. అందరితో చర్చించి మెరుగైన టూరిజం పాలసీ తీసుకొచ్చాం. పర్యాటక కేంద్రాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాలు జరిగేలా చూడాలి. పర్యాటకులు కొన్ని రోజులు ఉండేలా చూడాలి. ఇప్పుడు వెల్‌నెస్ సెంటర్లకు డిమాండ్ పెరుగుతోంది. పర్యాటక కేంద్రాలను బాగా మార్కెటింగ్ చేసుకోవాలన్నారు.




కూచిపూడి, కొండపల్లి, ఏటికొప్పాకను అభివృద్ధి చేస్తాం. గండికోట, అరకులో ఉత్సవాలు నిర్వహించాం. దసరా అంటే కోల్‌కతా, మైసూరే కాదు.. విజయవాడ కూడా గుర్తుకు రావాలి. దేశంలోనే నెంబర్ వన్ సిటీ-గా విజయవాడ నగరం మారతుంది. రాయలసీమలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం. మనకు తిరుపతి, శ్రీశైలం, మంత్రాలయం, కాణిపాకం శ్రీకాళహస్తి ఉన్నాయని సీఎం వివరించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ హోమ్ స్టే పోర్టల్‌ను సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి స్వర్ణ యుగం లాంటి దశ, దిశను సీఎం చంద్రబాబు కల్పిస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. 15 నెలల కాలంలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం వచ్చిందని ఉద్ఘాటించారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఏపీ కార్వాన్ టూరిజం బస్సులను పరిశీలించారు సీఎం. బస్సులో ఉన్న సౌకర్యాలు, వసతులు గురించి సీఎంకు వివరించారు అధికారులు. బస్సులో డైనింగ్ తరహా ఏర్పాట్లు- కూడా ఉంటే బాగుంటుందని సూచించారు సీఎం. ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకుని.. అవసరమైతే మార్పులు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి అందాలను అభివృద్ధి చేయడం ద్వారా నేడు అద్భుతమైన ప్రదేశాలుగా మారాయని వివరించారు. పర్యాటక రంగంలో సుస్థిరమైన మార్పు వచ్చిందని చెప్పడానికి ఏపీ ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. క్యాపిటల్, సోషలిజం, కమ్యూనిజం గురించి చాలా మంది మాట్లాడతారని.. కానీ వాటి గురించి మనకు వద్దని.. మనం టూరిజం గురించి మాట్లాడదామని పిలుపునిచ్చిన ఏ-కై-క నాయకులు చంద్రబాబు అని గుర్తుచేశారు మంత్రి కందుల దుర్గేష్. చంద్రబాబు కారణంగా నేడు రూ.10,644 కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కూడా పర్యాటక రంగానికి నిధులు ఇచ్చి సహకరిస్తుందని తెలిపారు. నేడు కొత్త కొత్త పాలసీల విధానాలను తెచ్చి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేస్తూ.... సరికొత్త పర్యాటక ప్రాంతాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. కార్వాన్ టూరిజం బస్సుల ప్రత్యేకతలను ఇప్పుడు అందరూ చూశారని తెలిపారు. పర్యాటక శాఖలో ఉన్న అధికారుల టీమ్ సమష్టిగా పని చేస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నారని ప్రశంసించారు. తమ వెనుకాల చంద్రబాబు ఉంటూ.. ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నందుకు ఆయనకు పర్యాటక శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్. ప్రపంచ పర్యాటక దినోత్సవం.. ఇదే రోజు 2000 సంవత్సరంలో చంద్రబాబుతో కలిసి ఆయన ఆలోచనలు పంచుకున్నానని ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత నేడు మళ్లీ టూరిజం కొత్త పాలసీని ఏపీలో అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఇప్పుడు చంద్రబాబు ద్వారా టూరిజం గైడ్ లైన్స్‌ను ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. పర్యాటక రాష్ట్రంగా అభివృద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది ఏపీ వ్యాప్తంగా 8 మెగా ఈవెంట్లు-, ప్రతి జిల్లాలో ఈవెంట్లు- నిర్వహించామని తెలిపారు. టూరిజంలో 20శాతం గ్రోత్ తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని.. అదే లక్ష్యంతో పని చేస్తున్నామని నొక్కిచెప్పారు. దేశవ్యాప్తంగా టూరిజం అభివృద్ధిలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేది తమ టార్గెట్ అని ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ పేర్కొన్నారు.

# శక్తివంతమైన వ్యవస్థగా బిఎస్ఎన్ఎల్

**మోడీ దూరదృష్టితో అనేక సంస్కరణలు**

**ఆవిష్కరణలకు ఇది అనుకూల సమయం**

**టెక్నాలజీ ప్రమోషన్‌లో తాను ముందుంటా**

**బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో బాబు**

విజయవాడ,సెప్టెంబర్27(సాక్ష్యం): బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటు-oదని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు



అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ- కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు. ఫోన్ అనేది మల్టీపర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ -టె-క్నాలజీ వచ్చిన తర్వాత ఏది అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటు-oదన్నారు. ప్రపంచానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశించే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు. స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.


# సూపర్ సిక్స్‌లో ఆటో డ్రైవర్లకు సాయం

**ఒక్కో డ్రైవర్ 15వేల నగదు అందచేత**

**దీపావళి కానుకగా 3లక్షల ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్27(సాక్ష్యం): వచ్చే నెల 4న సాయంత్రం 4గంటలకు రాష్ట్రంలోని 2.9లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15వేల చొప్పున సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అర్హులైన ప్రతి ఆటో, క్యాబ్ డ్రైవర్‌ను ఆదుకుంటామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో హామీలపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెండింగ్ చలాన్లు, ఫిట్‌నెస్ పత్రాలు క్లియర్ చేసుకున్న వారికీ ఆర్థిక సాయం అందిస్తాం. 1.34లక్షల మంది రైతులకు రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించాం. అనేక పంటలకు మద్ధతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నాం. ఆక్వా రైతులకు రూ.990 కోట్లు- రాయితీ ఇచ్చాం. రాయలసీమలో హార్టీకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక 4.7లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. చిన్న పొరపాటు- కూడా జరగకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. యువతకు ఉపాధి కల్పించడం మా ప్రభుత్వానికి టాప్ ప్రియారిటీ-. తమిళనాడులో ప్రభుత్వాలు మారినా అమ్మ క్యాంటీ-న్‌లు విస్తరించారు. కానీ, ఇక్కడ వైకాపా పాలనలో అన్న క్యాంటీన్లను లేకుండా చేశారు. మేం వచ్చాక 204 అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేశాం. భవిష్యత్తులో అన్న క్యాంటీ-న్ల సంఖ్య 271కి చేరుతుంది. ప్రతి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం పెట్టాలని చెప్పా. దీపావళి కానుకగా 3లక్షల ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం. 2029 లోగా అందరికీ సొంతిల్లు ఉండేలా చూస్తాం. పేదవాళ్లకు ఉచితంగా ఇవ్వాలనేదే మా లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు పెట్టాం.. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు పెడితే.. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని మరింత అభివృద్ధి చేసింది.. కానీ ఏపీలో దౌర్భాగ్యం.. అన్న క్యాంటీన్లను రద్దు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. అన్న క్యాంటీ-న్లను పునః ప్రారంభించామని తెలిపారు. ఇప్పుడు 204 అన్న క్యాంటీ-న్లు ఉన్నాయి.. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా 70 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నా మన్నారు. ఇప్పటి వరకు అన్న క్యాంటీన్ల ద్వారా 5.72 కోట్ల భోజనాలు పెట్టాం.. రూ.104 కోట్ల మేర సబ్సిడీని అందించామని గుర్తు చేశారు.. ప్రతి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం చేపడతామన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం... దీని కోసం రూ. 14,070 కోట్లు- ఖర్చు పెడుతున్నామని గుర్తు చేశారు. రేషన్ మాఫియాను అరికడుతున్నాం.. రేషన్ డిపోలను పునః ప్రారంభించామన్నారు.యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ తెచ్చామని సీఎం చంద్ర బాబు తెలిపారు. ఈ తరహా పాలసీ మరే ఇతర రాష్ట్రంలోనూ లేదని చెప్పారు. 1.63 కోట్ల మంది పేదలకు రూ. రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించా మన్నారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏడాదికి వేట విరామ సమయంలో రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. మత్స్యకారులకు ఇబ్బందిగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేశామని చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తున్నామన్నారు. బీసీలకు సబ్సిడీ మీద, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తామని తెలిపారు.



# ఖాతాదారులను నిండా ముంచేసిన భవితశ్రీ చిట్స్




**వరంగల్ ( సాక్ష్యం న్యూస్ ) :** భవితశ్రీ చిట్స్‌తో శ్రీకారం... బంగారు భవిష్యత్తు సాకారం అంటూ విస్తృత ప్రచారం చేసిన సంస్థ ఖాతాదారులను నిండా ముంచేసింది. ఇబ్బడిముబ్బడిగా బ్రాంచులను ఏర్పాటు చేసి కలల ప్రపంచాన్ని , అర చేతిలో స్వర్గాన్ని చూపిస్తూ సామాన్యుల జీవితాలతో చెలగాటమాడింది సంస్థ యాజమాన్యం. చిట్ సభ్యుల డబ్బులతో ప్రముఖులచే కార్యక్రమాలు నిర్వహించి తమకు ఇమేజే ఇది అని చెప్పకనే చెప్పి అటు అధికార యంత్రాంగాన్ని ఇటు సామాన్యులను "మాయా" ప్రపంచంలోకి నెట్టేసింది. తాజాగా సంస్థ ఛైర్మన్, వరంగల్ మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు అరెస్ట్ తో భవితశ్రీ చిట్స్ మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ తాటిపల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ నాగరాజు, క్లర్క్ సుషాంత్ లపై హన్మకొండ కేసు నమోదు అయింది. ఎఫ్ఐఆర్ నంబర్ 483/2024, సెక్షన్ 420 ఆర్ / డబ్ల్యు 34 ఐపీసీ, సెక్షన్ 5 ఆఫ్ తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1999లో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో ఏ1 నిందితునిగా ఉన్న గుండా ప్రకాష్ రావును రెండు రోజుల క్రితం హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేయగా మేనేజింగ్ డైరక్టర్ తాటిపల్లి శ్రీనివాస్ తో పాటు మిగతా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. అనతి కాలంలోనే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తృతంగా బ్రాంచులను ఏర్పాటు చేసి ప్రైవేట్ చిట్ ఫండ్ సంస్థల్లో భవితశ్రీ ఒకటి. చాలా చోట్ల బ్రాంచులను ఏర్పాటు చేసిన భవితశ్రీ చిట్స్ కంపెనీ ఖాతాదారులకు అబద్ధపు హామీలు ఇచ్చిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. చాలాచోట్ల బాధితులు భవితశ్రీ బ్రాంచ్ కార్యాలయాల్లో ఆందోళనలు చేపట్టినా కూడా రిజిస్ట్రేషన్ విభాగం అధికారులు కానీ, పోలీసులు కానీ చట్టపరమైన చర్యలు తీసుకోలేకపోయారు. కొంతమంది బాధితులు చిట్ ఫండ్ రిజిస్ట్రేషన్ యాక్టుకు విరుద్ధంగా వ్యవహరించి తమ సొమ్మును చెల్లించడం లేదంటూ రిజిస్ట్రేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా సెటిల్ మెంట్ కే ప్రాధాన్యం ఇచ్చారు.కానీ చట్టాలకు పని చెప్పలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో భవితశ్రీ చిట్స్ యాజమాన్యం ఇష్టారీతిన వ్యవహరించి ఖాతాదారులను నిట్టనిలువునా ముంచిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్రాంచ్ కార్యాలయాలను ఆర్భాటంగా ప్రారంభించిన భవిత్రశ్రీ మేనేజ్ మెంట్ వాటిని గుట్టు చప్పుడుకు కాకుండా కనుమరుగు చేసిందన్న విమర్శలు కూడా లేకపోలేదు. అయితే బ్రాంచ్ ఆఫీసులు ఏర్పాటు చేయాలన్నా, చిట్ లో కొత్త గ్రూప్ ప్రారంభించాలన్నా, బ్రాంచిలను తొలగించాలన్న సొసైటీ రిజిస్ట్రేషన్ కార్యాలయాల అనుమతి తప్పని సరి. కొత్తగా చిట్ ఏర్పాటు చేసిన సభ్యులను చేర్పించుకునే ప్రక్రియలో భాగంగా చిట్ విలువకు తగిన మొత్తంలో సొసైటీ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఫిక్స్ డిపాజిట్లు చేయడం కానీ, ప్రాపర్టీ మార్ట్ గేజ్ చేయడం కానీ చేయాల్సి ఉ ంటుంది. ఆ తరువాతే కొత్త చిట్ గ్రూపును స్టార్ట్ చేయాలని నిబంధనలు చెప్తున్నాయి. ఒకవేళ రిజిస్ట్రేషన్ కార్యాలయాలతో సంబంధం లేకుండానే సంస్థ కొత్త చిట్ గ్రూప్ నిర్వహించినట్టయితే సంస్థపై చర్యలు తీసుకోవల్సి ఉంటుంది. చిట్ గ్రూపులో సభ్యుడి పేరు మార్చాలన్నా కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయం ద్వారా అనుమతులు తీసుకోవల్సి ఉంటుంది. కానీ భవితశ్రీ చిట్ సంస్థ బ్రాంచ్ఉంటుంది. కానీ భవితశ్రీ చిట్ సంస్థ బ్రాంచ్ లను ఏర్పాటు చేసినా వాటిని మార్చినా, తొలగించినా రిజిస్ట్రేషన్ విభాగం నుండి మాత్రం పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిట్ సంస్థలో సభ్యులు డిపాజిట్ చేసిన నగదును ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లించరాదని నిబంధనలు చెప్తున్నాయి. కానీ భవితశ్రీ చిట్ సంస్థలో డిపాజిట్లతో రియల్ ఎస్టేట్ తో పాటు ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. చిట్ గ్రూపు సభ్యునికి తిరిగి నగదు మాత్రమే చెల్లించాల్సి ఉన్నప్పటికీ తమ సంస్థ, అనుబంధ సంస్థల ద్వారా నిర్వహిస్తున్న వెంచర్లలో డిపాజిటర్లకు ప్లాట్లను అంటగట్టినట్టుగా తెలుస్తోంది. మార్కెట్ ధరకన్నా ఎక్కువ ధర వసూలు చేసి కూడా డిపాజిటర్లను మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఫిక్స్ డిపాజిట్ విధానం చిట్ సంస్థలు నిర్వహించరాదని చట్టాలు చెప్తున్నాయి. ఇందుకు రిజర్వ్వా బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవల్సి ఉంటుందని న్యాయ నిపుణులు చెప్తున్నారు. డిపాజిట్లు చేసుకునే విధానం ఈ సంస్థలో కొనసాగినట్టయితే వారిపై రిజర్వ్ బ్యాంక్ ఇండియా ఆర్థిక నేరాల ప్రకారం చర్యలు తీసుకుంటుంది. కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు అక్షర చిట్ ఫండ్ సంస్థ విషయంలో కఠినంగా వ్యవహరించారు. చిట్ సభ్యులకు న్యాయం చేసేందుకు ఆస్తులను అటాచ్ చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేయడమే కాకుండా ఫిబ్రవరి 7న అక్షర చిట్ ఫండ్ సంస్థకు సంబంధించిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జీఓఆర్డీ నంబర్ 101ను విడుదల చేసింది. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదయిన కేసులో ఈ మేరకు పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి ఉత్తర్వులు జారీ చేయించారు. భవితశ్రీ చిట్స్ విషయంలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసినట్టయితే బాధితులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అనధికారికంగా చిట్ గ్రూపులు కొనసాగించినట్టయితే ఇందుకు అవసరమైన చట్టాలను కూడా అమలు చేసినట్టయితే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని అంటున్నారు.

### మున్సిపల్ కార్మికులకు దసరా

## బోనస్ 3నెలల సరుకులు పంపిణీ చేయాలి



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 27( సాక్షం న్యూస్ )** జర్నలిస్ట్ షైక్ ఫయాజ్ మున్సిపల్ కార్మికులందరికీ దసరా బోనస్ ఇవ్వలని మున్సిపల్ కమిషనర్ గారికి సిఐటియు యూనియన్ తరపున పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా పండగ కాబట్టి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరూ దళితులు మధ్యతరగతి కుటుంబాల వారె తక్కువ జీతంకి పనిచేస్తున్నారు దసరా దీపావళి పండగలకు కార్మికులు చాలా కష్టపడి పని చేస్తారు నారాయణఖేడ్ ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు పండగ సందర్భంగా వారికి ఏం ఇచ్చిన తక్కువే అని అన్నారు కావున కమిషనర్ గారు కార్మికులందరికీ బోనస్ చట్టం వర్తింపచేసి కార్మికులందరికీ 20% దసరా పండగ బోనస్ ఇవ్వాలని సిఐటియు కోరుతుంది గతంలో ఏ ప్రభుత్వం ఏ కమిషనర్ ఇవ్వని బోనస్ ప్రస్తుత కమిషనర్ ప్రభుత్వం ఇచ్చిందని గొప్పలు చెప్పుకుంటారని కావున కార్మికులకు బోనస్ ఇచ్చే విధంగా చూడాలని అన్నారు మున్సిపల్ కార్మికులు చంద్రకళ శకుంతల సాయమ్మ సిద్ధమ్మ నరసమ్మ రాజు సాయిలు రవి సుధాకర్ తదితరులు ఉ న్నారు.

## హామీలు అమలు చేయని పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు

– ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ సెప్టెంబర్ 27 ( సాక్ష్యం న్యూస్ ) :** గత ఎన్నికల్లో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక విస్మరించిన పాలక పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా సంగె%శీ% మండల సమావేశం కామ్రేడ్ మండల ఐలయ్య అధ్యక్షతన స్థానిక కుంటపెల్లి గ్రామంలో జరగగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలకు ఓట్లు సీట్లు అధికారంపై ఉ న్నంత ప్రేమ ప్రజా సమస్యల పరిష్కారంపై లేకపోవడం దారుణం అన్నారు. అధిక వర్షాలు యూరియా కొరత పంట రుణాలు లేక రైతాంగం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటుంటే కనీసం భరోసా కల్పించే పరిస్థితి కూడా లేకపాయనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఆశాజనకమైన అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక అరాకొర అమలు చేసి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రజలకు ఉపయోగపడే హామీలను అమలు చేయకుండా దాటవేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వ వైఫల్యాలు అధిక వర్షాలతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యాచరణ రూపొందించి సంబంధిత కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టి పరిష్కారానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో సమస్యలతో పాటు అవినీతి అక్రమాలు దోపిడీ విపరీతంగా పెరిగిపోయాయని స్థానిక ఎన్నికల్లో అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలు సమయత్తం కావాలని కోరారు. ంఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి మండల కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ మండల నాయకులు గోనె రామచందర్ సోమిడి రవి జక్క అశోక్ రౌతు శ్రీను నాలం కొమురయ్య దుపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

### గురిజాల గ్రామ అభివృద్ధి కొరకై

## కిషన్ రెడ్డిని కలిసిన కక్కెర్ల రవీందర్ గౌడ్



**నర్సంపేట సెప్టెంబర్ 17 ( సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో దీర్ఘకాలికంగా పేరుక పోయిన సమస్యలను పరిష్కరించాలని, గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కక్కెర్ల రవీందర్ గౌడ్ శనివారం కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మండలంలోనే అతిపెద్ద గ్రామాలలో గురిజాల గ్రామం ఒకటని, గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ , ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. గురిజాల గ్రామం నుండి నర్సంపేట పట్టణానికి వెళ్ళు అతి ముఖ్యమైన పెద్దం చెరువు లోలెవల్ వంతెనకు శంకుస్థాపన ప్రారంభించి ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని, ముందు స్థానిక ఎన్నికలు ఉ న్నాయనే ఉద్దేశంతోనే తూతూ మంత్రంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేశారని ఆయన దుయ్యబట్టారు. గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లను పూర్తి చేయక పోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు రవీందర్ గౌడ్ కిషన్ రెడ్డికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వాటితో పాటు గ్రామంలో ఉన్న మిగతా సమస్యలను, గ్రామాభివృద్ధికి కేంద్ర నిధులతో పని చేయించాలని ఆయన కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం సర్వే చేయించాలి

– పంటలను పరిశీలించిన బీఆర్ ఎస్ మండల బృందం





**ఖానాపురం సెప్టెంబర్ 27 ( సాక్ష్యం న్యూస్ )** దెబ్బతిన్న పంటలను సర్వేచేయించి ఎకరాకు రూ30 వేలు నష్టపరిహారాన్ని అందించాలని బీఆర్ ఎస్ మండల పార్టీ బాధ్యులు మహలక్ష్మీ వెంకటనర్సయ్య ,వేములపల్లి ప్రకాష్ రావు, బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం వేపచెట్టు తండా పరిధిలో దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న పంటలను బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ బృందం శనివారం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా అందక దెబ్బతిన్న పంటలకు తోడు అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడ రాక రైతాంగానికి అప్పులే మిగిలాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా అందక అధిక వర్షాలతో పంట చేతికొచ్చే దశలో నేలపాలు కావడంతో పెట్టిన పెట్టుబడి రాదని అప్పుల పాలు అవుతామంటూ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి వ్యవసాయ అధికారులను ఎలక్షన్ కోడ్ తో సంబంధం లేకుండా తక్షణం సర్వే చేయించాలని కోరారు. నష్టపోయిన రైతుకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మి వెంకట నరసయ్య, ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , నర్సంపేట ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మాజీ సర్పంచులు బాలకిషన్ వెంకన్న రమేష్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్కే మౌలానా, బాలు నాయక్ , మక్కా వెంకన్న , దెబ్బేట ఉపేందర్ , సొసైటీ డైరెక్టర్లు రాజు, అశోక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ , శ్రీనివాస్ గౌడ్ , రెడ్డి నాయక్ , మాజీ ఎంపీటీసీలు పూల్ సింగ్ రామస్వామి , మురళి, బిక్షపతి, ఉపేందర్ , బెజవాడ వెంకన్న , రైతులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం


– మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 27 సెప్టెంబర్** వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. ఇటీవల మెదక్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల వరదల్లో కొట్టుకుపోయిన హవేలి ఘనపూర్ మండలానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 5 లక్షల చొప్పున మొత్తం రూ 10లక్షల చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉ ందన్నారు. పంటలు నష్టంతో పాటు ఇతర ఆస్తి నష్టాలపై అధికారులు అంచనా వేశారన్నారు. భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉ న్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉ ండాలన్నారు. అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

– మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 27 సెప్టెంబర్** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. శనివారం హవేలి ఘనపురం మండల పరిధిలో నూతనంగా రూ 43 కోట్లతో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ (ఏటిసి) ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నాగరాజు టీజీఐఐసి జోన్ మేనేజర్ శ్రీవాణి ఏటీసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

### స్వరాష్ట్రం కోసం

## పరితపించిన మహావ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

– నీలం మధు ముదిరాజ్

– చిట్కుల్‌లో ఘనంగా కొండా జయంతి వేడుకలు



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 27 సెప్టెంబర్** లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన నీలం..కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్,ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్వాతంత్ర సమరయోధులు మరియు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత ఉన్న నాయకులు అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు..

### చత్రపతి శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**నర్సంపేట సెప్టెంబర్ 27 ( సాక్ష్యం న్యూస్ ) :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను శివాజీ రోడ్ లోని చత్రపతి శివాజీ ఫ్రెండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆరవ రోజు అమ్మవారూ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. శనివారం సాయంత్రం కాశీ పండితులచే మహా హారతి కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఇట్టి మహత్కర కార్యక్రమాన్ని భక్తులు వీక్షించి అమ్మవారి దీవెనలు తీసుకున్నారు. అగర్బత్తి హారతి, శంకువందన హారతి, ధూపం హారతి, మహా హారతి, రుద్ర హారతి పుష్పాంజలి హారతి, ఆరు రాకల మహ హారతి లతో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, చత్రపతి శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### యాభై శాతం కంటే ఎక్కువ గిరిజన ఓటర్లు ఉన్న స్థానిక

## సంస్థల యూనిట్‌లను గిరిజనులకే కేటాయించాలి

– జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (సాక్ష్యంన్యూస్)** ఇరవై సంవత్సరాల లంబాడీల సుదీర్ఘ పోరాటం తరువాత మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర శేఖర్ గిరిజన ఆవాసాలను పంచాయతీ లను చేయడమా జరిగింది, చేసిన సంతోషం ఐదు సంవత్సరాలు తిరగకుండానే 90 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న తండా పంచాయతీ లను సర్పంచ్ ఎన్నికలలో వేరే వారికి కేటాయించడాన్ని లంబాడీల ఐక్య వేదిక తీవ్రముగా తప్పు పడుతున్నది.యాభై శాతం కంటే ఎక్కువగా జనాభా ఉన్న పంచాయతీ లను ప్రజాస్వామ్య బద్దంగా గిరిజనులకు గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగింది. రూరల్ జనాభా ఎక్కువ ఉన్న గిరిజనులకు వారి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలు అయిన జడ్పీటీసీ లలో, జెడ్పీ చైర్మన్ లలో, ఎంపీటీసీ లలో, ఎంపీపీ లలో, సర్పంచ్ లలో, ఉప సర్పంచ్ లలో , వార్డు మెంబర్ లలో రిజర్వేషన్లు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు వెలువడిన రిజర్వేషన్ కేటాయింపులను చూస్తే అర్థం ఔతుంది అని ధ్వజం ఎత్తారు.జరిగిన తప్పును వారం లోగా సరి దిద్దు కొని యాభై శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న సీట్లను గిరిజనులకు కేటాయించాలని అలాగే, ఇతర స్థానాల్లో పది శాతం రిజర్వేషన్ లను కేటాయించాలని లంబాడీల ఐక్య వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నాము.ఇటు మున్సిపల్ ఎలక్షన్స్ లలో, కార్పొరేషన్ ఎలక్షన్ లలో, అలాగే జిహెచ్ఎంసి ఎన్నికలో కూడా ఇక్కడ జనాభా తక్కువ ఉంది అని మమల్ని విస్మరించి ఇవ్వాళ రూరల్ ప్రాంతాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మా పై కుట్ర చేయడాన్ని తీవ్రముగా ఖండిస్తున్నాం అని చెప్పారు.

## ప్రణాళికాబద్ధంగా పటాన్ చెరు డివిజన్ అభివృద్ధి

– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

– రెండు కోట్ల 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**పటాన్‌చెరు సెప్టెంబర్ 27 (సాక్ష్యంన్యూస్)** ప్రభుత్వ సహకారం.. ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో రెండు కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్డు, వరద నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రులు

– శ్రీ మహాలక్ష్మి దేవిగా పూజ లందుకున్న దుర్గామాత

– అమ్మ వారి సేవలో మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు



**కొల్చారం (సాక్ష్యంన్యూస్) సెప్టెంబర్ 27 :** కొల్చారం మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రంగు రంగులు గా మండపాలలో విద్యుత్తు దీపాల అలంకరణల మధ్య అమ్మవారు ఐదవ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో విశేష పూజలు అందుకుని. భక్తులకు దర్శనం ఇచ్చారు. పోతం శెట్టి పల్లిలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారికి ఐదవ రోజు మాజీ సర్పంచ్ గడ్డమిది నాగరాణి నర్సిములు, మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్య సిద్దిరాములు ఇరువురు దంపతులు వేద పండితులు కోలా చల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య వైబవంగా పూజ నిర్వహించారు. ఇరువురి దంపతులను మండప నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజేష్, నర్సిములు, అంజగౌడ్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, బోనాల పండుగ ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియపరచాలి కలెక్టర్

– కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

– పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా అధికారులు మహిళలు



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 27 సెప్టెంబర్** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, ఐ కే పీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. , కలెక్టర్, అదనపు కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ బోనాలు పండుగల ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియపరచాలని రక్తహీనత సమస్య నుండి మహిళలను కాపాడడానికి జిల్లా సంక్షేమ శాఖ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి అవగాహన కల్పించాలన్నారు.మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని రకాల పరీక్షలు నిర్వహించుకుని వారి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉన్నట్లయితే ఆ కుటుంబం అంతా పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ రాహుల్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## " హెూత్స్ " సేవా కార్యక్రమాలు అభినందనీయం: జె రవికుమార్

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న " నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ " జె రవికుమార్

– 40 మంది మహిళా వాలంటీర్లకు ఉపాధి కల్పన దిశగా: కె వెంకటేశ్వర్లు




**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** శనివారం నాడు ప్రకాశంజిల్లా బేస్తవారిపేట,కొమరోలు మండలాలలో " హెూత్స్ " స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన 40 మంది మహిళా వాలంటీర్లకు ఉపాధి అవకాశాలను కల్పించుట గురించి ఒక్క రోజు శిక్షణ ను పీ.వీ.పురం లోని " బాలకీర్తి " నిలయం ఆవరణలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశంజిల్లా నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ " జె.రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ప్రకృతి వ్యవసాయం తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం,నాటుకోళ్ళ పెంపకం పరిశ్రమ పై అవగాహన కల్పించారు.పీఎం ఇ జి ఏ పి ఎఫ్ పి ఎస్ లాంటి వివిధ రకాల ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.మహిళ వ్యవసాయ దారులకు వివిధ రకాల పథకాలకు శిక్షణ ను ఏర్పాటు చేయునట్లు తెలిపారు.ఉత్పత్తి అయ్యే వస్తువులను సుదూర ప్రాంతాలకి వెళ్లి మార్కెటింగ్ చేయగల సామర్థ్యంను పెంపొందించు కొనవలేనని తెలిపారు.అనంతరం నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ గోపుభూపతిరెడ్డి కూడా మహిళలకు మరికొన్ని సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి " హెూత్స్ " ప్రాజెక్టు డైరెక్టర్ " కె వెంకటేశ్వర్లు " నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. సభాధ్యక్షులుగా కోశాధికారి " గడ్డం.ఓబయ్య " పాల్గొన్నారు.40 మంది మహిళ వ్యవసాయ దారులు పాల్గొన్నారు.

## ఘనంగా షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో స్థానిక ప్రజా సంఘాల భవనంలో భారత యువజన ప్రజాతంత్ర సంఘం( డి వై ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి కోట శ్రీకాంత్ అధ్యక్షత వహించగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మధుసూదన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలో జన్మించాడని అలాగే ఈ పేరు చెప్తే మనిషిలో నరనరాన భావోద్వేగం వస్తుంది అతి చిన్న వయసులో దేశం కోసం పోరాటం చేసిన వ్యక్తి భగత్ సింగ్. 21 సంవత్సరంలో ఉరి తీయబడ్డ వ్యక్తి భగత్ సింగ్. ఉరి కంభం ఎక్కే ముందు ఉరి తాడును ముద్దాడిన వ్యక్తి భగత్ సింగ్.పొలంలో విత్తనాలు చల్లితే మొక్కలు వస్తాయి. పొలంలో తుపాకులు చల్లితే మళ్ళీ తుపాకులు మొలుస్తాయా అని అడిగిన వ్యక్తి భగత్ సింగ్.ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ పార్లమెంటుపై బాంబుల వేసిన వ్యక్తి భగత్ సింగ్.తాను ఉరితీయ తీసే కొద్దీ క్షణాల ముందు నీకేం కావాలి అని అడిగితే ఒక పాకి పని చేసే అమ్మ చేత భోజనం వడ్డించుకుని తిన్న వ్యక్తి భగత్ సింగ్.1928 లో లాడర్స్ నూ అధికారిని లాహోర్ లో కాల్చి చంపిన దాంట్లో భగత్ సింగ్ మొదటివాడు..భగత్ సింగ్. రాజ్ గురు. సుకుదేవ్ ముగ్గురు ఒకేరోజు ఉరి తీయబడ్డారు..ఈరోజు దేశ యువత భగత్ సింగ్ నూ ఆదర్శంగా తీసుకొని, నాటి భావి భారత పౌరులు, నూతన భారతదేశాన్ని నిర్మించాలని మధు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, డివైఎఫ్ఐ మండల నాయకులు కోటా శ్రీకాంత్, పాగిండ్ల శీను సోమనబోయిన, పోడుపు గంటి వంశీ అక్కినపల్లి చింటూ, తమ్ముడబోయిన భార్గవ్, మూడు దయాకర్, రామ్ కుమార్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ హయంలో నిరుద్యోగులు

## ఉపాధికి దూరంగా వ్యసనానికి దగ్గరగా చేరారు

– తియ్యరి కాదు ప్రాక్టికల్ విద్య – ఏటిసి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మురళి నాయక్









**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏ టి సి ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు సీఎం ఆధ్వర్యంలో మల్లె పెల్లి నందు ఐదు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్స్ ని ప్రారంభించడం జరిగిందని వీటితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో 45 ఏటి సెంటర్లు ప్రారంభించారని అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం నందు ఏటీసీ కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు గతంలో ఐటిఐ సెంటర్లు ఏర్పాటు చేశారని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటిఐ కాలేజీలు నూతనపద్దాయని గత ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉపాధి లేక వ్యసనాలకు బానిసలు అయ్యారని తెలియజేశారు అంటే అది టిఆర్ఎస్ ప్రభుత్వమే నిరుద్యోగులను నట్టేట మంచిదని కానీ రేవంత్ సర్కార్ ప్రజా ప్రభుత్వం కొలువుదిన తర్వాత నిరుద్యోగుల కోసం ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న దానికి సంతోషించాల్సింది పోయి ప్రజా ప్రభుత్వం పై విఆర్ఎస్ నాయకులు హేళన చేయడం సిగ్గుచేటు అన్నారు అంతేకాకుండా అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లో ప్రతి సంవత్సరానికి మానుకోట నుంచి 170 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. మానుకోటలో 63 కోట్ల రూపాయలతో ఏటీసీ సెంటర్ను ప్రారంభించడం జరిగిందని టాటా గ్రూప్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఏటీసీ శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందిన వారికి పక్కా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఈ లక్ష్యంగా ఏంటి సెంటర్లను ఏర్పాటు చేశామని అంతేకాకుండా ఏటీసీలో శిక్షణ పొందిన నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కూడా ప్రభుత్వం ఉంది అని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అధికారులు,ఉపాధ్యాయులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

## ఘనంగా వేడుకలు పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండంత మనసు ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తామని చింత ప్రభాకర్అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండంత మనసు ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తామని చింత ప్రభాకర్అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ద్వారా చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసుకున్నాం... సదాశివపేట చేనేత సహకార సంఘానికి కొండా లక్ష్మణ్ బాపూజీ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరించుకోవడం జన్మధన్యం అయ్యిందని తెలిపారు వేడుకలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అతి కష్టంగా విజయాన్ని అందుకున్న భారత్

ఆసియా కప్‌లో అత్యంత ఉత్కంఠగా జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో భారత జట్టు చెమటోడ్చింది. అతి కష్టంగా విజయాన్ని అందుకోగా.. హ్యాట్రిక్ ఓటమితో శ్రీలంక స్వదేశం చేరింది. ఆసియా కప్‌లో ఫేవరేట్ జట్టుగా బరిలోకి దిగిన భారత్‌కు వరుస భారీ షాక్‌లు ఎదురవుతున్నాయి. ఆఖరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో పసికూన ఒమన్ చేతిలో ఓడిపోయే మ్యాచ్‌ను కాపాడుకుని టీమిండియా పరువు నిలబెట్టుకుంది. సూపర్ 4 లో శ్రీలంకతో పోరాడి విజయాన్ని అందుకుంది. ఆసియా కప్ ఫైనల్ ముంగిట ఇలా భారత్ విపత్కర పరిస్థితులు ఎదుర్కోవడం సవాల్‌గా మారింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఎలా ఆడుతుందోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దుబాయ్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో భాగంగా సూపర్ 4లో శనివారం భారత్, శ్రీలంక బరిలోకి దిగాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ మరోసారి అర్ధ సెంచరీతో చెలరేగి ఆడాడు. 31 బంతుల్లో 61 పరుగులు చేయగా.. తెలంగాణ పోరడు తిలక్ వర్మ 34 బంతుల్లో 49 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కొద్దిలో అర్ధ సెంచరీని కోల్పోయాడు. సీనియర్ ఆటగాడు సంజూ శామ్‌సన్ 39 స్కోర్‌తో పర్వాలేదనిపించగా.. మిగిలిన బ్యాటర్లు తలా కొన్ని పరుగులు చేశారు. చరిత్ హసలంక, దసూన్ శనక, మహీశ్ తీక్షణ ఒక్కో వికెట్ పడగొట్టారు. భారీ లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక అద్భుతంగా పోరాడింది. చివరి బంతి వరకు విజయం కోసం శ్రమించి స్కోర్‌ను సమం చేసింది. 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. పాథుమ్ నిస్సాంక సెంచరీతో దుమ్మురేపాడు. భారత బౌలర్లను ఉతికి ఆరేశాడు. 58 బంతుల్లో 107 పరుగులు చేసి నిస్సాంక అనేక రికార్డులు నమోదు చేశాడు. అతడికి తోడుగా కుశాల్ పెరెరా 32 బంతుల్లో 58 పరుగులు తీసి గొప్ప సహకారం అందించాడు. శనక 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచి స్కోర్‌ను సమం చేశాడు. భారత బౌలర్లు స్కోర్‌ను కాపాడడంలో విఫలమయ్యారు. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు. స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ నిర్వహించగా శ్రీలంక స్కోర్ తీయడంలో విఫలమైంది. అర్ష్‌దీప్ అద్భుతంగా బౌలింగ్ చేయడం బరిలోకి దిగిన శ్రీలంక ఒక్క పరుగే చేయగా.. ఒక వైడ్‌తో మొత్తం రెండు పరుగులు చేసింది. బ్యాట్ అందుకున్న సూర్య కుమార్ తొలి బంతికే మూడు పరుగులు తీయడంతో భారత్ విజయం సాధించింది. గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ ఇంతగా పోరాడడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పటికే ఫైనల్ ఆసియా కప్‌ను అందుకుంటుందని అందరూ భావిస్తుండగా పసికూన ఓమన్‌తోపాటు ఇప్పుడు శ్రీలంక నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంపై భారత జట్టు దృష్టి సారించాల్సి ఉంది. బౌలింగ్ దళం పటిష్టం కావాల్సి ఉంది. మరి రేపు జరగనున్న ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ ఎలా ఆడుతుందనేది ఉత్కంఠ నెలకొంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో ఓడించిన భారత్ ఫైనల్‌లో కూడా అదే చేయాలని యావత్ భారతావని కోరుతోంది.

# అభిషేక్, హార్దిక్‌కు గాయాలు!

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌తో ఆదివారం తలపడనున్న నేపథ్యంలో టీమ్‌ఇండియాకు గాయాల రూపంలో ఊహించని షాక్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. భారత్‌కు కీలకమైన ఇద్దరు ఆటగాళ్లు ఓపెనర్ అభిషేక్ శర్మ, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య గాయాల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. అయితే వీరిద్దరూ ఫైనల్‌కు అందుబాటులో ఉంటారని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపారు. శ్రీలంకతో జరిగిన సూపర్ 4 చివరి మ్యాచ్‌లో భారత్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఆ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఫీల్డింగ్‌కు రాకపోవడం, హార్దిక్ పాండ్య కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేసి అటుపై బౌలింగ్‌కు రాకపోవడం అభిమానుల్లో సందేహాలు రేకెత్తించింది. దీనిపై స్పష్టతనిచ్చిన మోర్కెల్, చిన్నపాటి క్రాంప్స్ వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్నారు. 'హార్దిక్‌కు దుబాయ్ వాతావరణం ఇబ్బందిగా మారింది. కండరాలు పట్టేయడంతో మళ్లీ బౌలింగ్ చేయలేదు. కానీ అది పెద్ద గాయం కాదు. అభిషేక్ కూడా క్రాంప్స్ కారణంగానే ఫీల్డింగ్‌కు రాలేకపోయాడు. వీరిద్దరూ త్వరగానే కోలుకుని ఫైనల్ కోసం సిద్ధంగా ఉంటారు' అని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్‌కు కేవలం ఒక్కరోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో ప్రత్యేకమైన ట్రైనింగ్ సెషన్ ఏర్పాటు చేయడం లేదని, ఆటగాళ్లకు మసాజ్, రిలాక్సేషన్ సెషన్లు మాత్రమే ఉంటాయని మోర్కెల్ చెప్పారు.



పాకిస్థాన్‌కు భారత్ కంటే అదనంగా ఒక రోజు విశ్రాంతి దక్కిన నేపథ్యంలో, టీమ్ ఇండియా ఆటగాళ్లు ఎక్కువగా శ్రమపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పూర్తిస్థాయిలో బరిలో దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిమానులు మాత్రం అభిషేక్, హార్దిక్‌లు ఫిట్‌గా ఉండాలని ఆశిస్తున్నారు. క్రికెట్‌లో భారత్ పాక్ మ్యాచ్‌కు ఉన్న క్రేజే వేరు. అదే మల్టీనేషనల్ టోర్నమెంట్‌లో ఈ దాయాదులు ఫైనల్‌లో తలపడితే అంతే సగతులు ఇక. ఆసియా కప్‌లో భాగంగా సెప్టెంబర్ 28న ఆదివారం భారత్- పాక్ టైటిల్ ఫైట్‌లో తలపడనున్నాయి. అయితే ఆసియా కప్‌నకు చాలా పెద్ద చరిత్రే ఉంది. 1984లో ఈ టోర్నమెంట్‌ను తొలిసారి నిర్వహించగా, అప్పటినుంచి దాదాపు 16 ఎడిషన్‌లు పూర్తి చేసుకుంది. ప్రతీ ఎడిషన్‌లో భారత్- పాక్ గ్రూప్ స్టేజ్, సూపర్ 4 దశలో తలపడ్డాయి. ఇందులో భారత్ అత్యధిక సార్లు ఆధిపత్యం ప్రదర్శించింది. కానీ, ఏ ఎడిషన్‌లో కూడా భారత్- పాక్ ఫైనల్‌లో తలపడలేదు. గడిచిన 41 ఏళ్లలో ఆసియా కప్ ఫైనల్‌లో ఇరుదేశాలు తలపడడం ఇదే తొలిసారి. దీంతో ఈ మ్యాచ్ పట్ల క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాల నేపథ్యంలో ఇలాంటి టోర్నమెంట్‌లో పాక్‌ను తుదిపోరులో ఓడించి టైటిల్ నెగ్గడం టీమ్‌ఇండియాకు ఫుల్ కిక్ ఇస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



# కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఈ టోర్నమెంట్‌లో అజేయంగా దూసుకుపోతోంది. ఫైనల్‌లో పాకిస్తాన్‌తో తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంలో కుల్దీప్ కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన అద్భుతమైన ఫామ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఈ టోర్నమెంట్‌లో ఏ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా దూసుకుపోతోంది. ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో టైటిల్ కోసం తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో బ్లూ టీమ్ ఒక సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది, అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం సాధించింది. శ్రీలంకపై భారత్ సాధించిన ఈ విజయంలో ప్రధాన హైలైట్‌లలో ఒకటి స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుత ప్రదర్శన. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన కుల్దీప్, 31 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఈ ప్రదర్శనతో 30 ఏళ్ల కుల్దీప్, ప్రస్తుత ఆసియా కప్ 2025లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు ముందు కుల్దీప్, అమ్జద్ జావేద్ చెరో 12 వికెట్లతో టోర్నమెంట్‌లో సంయుక్తంగా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లుగా ఉన్నారు. అయితే, శ్రీలంక మ్యాచ్‌లో కుల్దీప్ తీసిన ఒక వికెట్‌తో అతని మొత్తం వికెట్ల సంఖ్య 13కి చేరుకుంది, దీంతో అతను ఇప్పుడు ఒంటరిగా టాప్ స్థానంలో ఉన్నాడు. ఫైనల్‌లో కూడా కుల్దీప్ మాయాజాలం కొనసాగితే, భారత్‌కు తిరుగుండదు. 2025 ఆసియా కప్ చివరి గేమ్ అయిన శ్రీలంకపై సూపర్-ఓవర్ విజయం సాధించిన తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన జట్టు ప్రదర్శనపై మాట్లాడారు. ఇరు జట్లు చెరో 202 పరుగులు చేసిన తర్వాత, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ వేడుకలో సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "ఇది ఫైనల్ మ్యాచ్ లా అనిపించింది. రెండవ ఇన్నింగ్స్‌లో ఫస్ట్ హాఫ్ తర్వాత మా అబ్బాయిలు చాలా అద్భుతమైన నైపుణ్యాన్ని చూపించారు. దీన్ని సెమీ-ఫైనల్ లాగా ఆడమని వారికి చెప్పాను. అందరినీ దగ్గరగా ఉంచండి, మంచి ఎనర్జీతో ఆడండి, ఆపై ఏం జరుగుతుందో చూద్దాం అన్నాను. విజయం సాధించినందుకు సంతోషంగా ఉంది" అని అన్నారు. సూర్యకుమార్ మాటలు జట్టులో ఉన్న ఆత్మవిశ్వాసాన్ని, చివరి వరకు పోరాడే స్ఫూర్తిని స్పష్టం చేస్తున్నాయి.

# నేడు భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఫైనల్

## జట్టు విజయానికి కీలకం కానున్న ముగ్గురు ఆటగాళ్ళు

ఆసియా కప్ చివరి దశకు చేరుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ నేడు జరగనుంది. ఈ క్రమంలో ఈ ముగ్గురు ఆటగాళ్లు బాగా ఆడితేనే పాకిస్థాన్ పై జరిగే ఆసియా కప్ ఫైనల్ లో భారత్ గెలుస్తుందని చెబుతారు. ఆసియా కప్ 2025 సిరీస్ చివరి దశకు చేరుకుంది. సెప్టెంబర్ 9న ప్రారంభమైన ఆసియా కప్ నేటితో ముగుస్తుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ జట్టును రెండుసార్లు టీమ్‌ఇండియా మట్టికరిపించింది. బంగ్లాదేశ్, శ్రీలంక టీమ్స్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించాయి. నేడు జరగనున్న ఫైనల్ మ్యాచ్ లో పాకిస్థాన్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ నేటి రాత్రి 8 గంటలకు ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ రెండుసార్లు తలపడ్డాయి. రెండు సార్లు, భారతదేశం రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసి ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా గెలిచింది. ఈ విషయంలో భారతదేశం వరుసగా మూడవ ఆదివారం పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌లో పాకిస్తాన్ చాలా సాధారణ ప్రదర్శన కనబరిచినప్పటికీ, %ు%20 మ్యాచ్‌లలో ఏదైనా జరగవచ్చు కాబట్టి ఫైనల్‌పై



అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ విషయంలో భారత జట్టు గతంలో ఆడిన రెండు మ్యాచ్‌ల మాదిరిగా ఇది అంత సులభం కాదని చాలా మంది అంటున్నారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా గాయపడినట్లు వార్తలు వస్తున్నందున , ఎవరు ఆడతారనేది పెద్ద ప్రశ్న. అలాంటప్పుడు, రేపటి ఫైనల్‌లో భారత జట్టు విజయానికి ఈ ముగ్గురు ఆటగాళ్ళు కీలకం అవుతారు. ఆ ముగ్గురు బాగా ఆడకపోతే, భారతదేశం ఓడిపోయే అవకాశాలు పెరుగుతాయి. ఓపెనింగ్ పొజిషన్‌లో ఆడుతున్న సంజూ శామ్‌సన్, ఈ సిరీస్‌లో నంబర్ 5 ఆటగాడిగా కొత్త స్థానంలో ఆడనున్నాడు. శ్రీలంకతో జరిగిన గత మ్యాచ్‌లో తన సాధారణ దూకుడు ఆటను ఆడిన తర్వాత అతని ఆత్మవిశ్వాసం పెరిగింది.

భారత జట్టు మిడిల్ ఆర్డర్ పరుగులు చేస్తేనే పాకిస్థాన్‌పై పెద్ద స్కోరు సాధించగలదు. ఛేజింగ్‌తో పాటు, పాకిస్థాన్‌ను నియంత్రించగల లక్ష్యాన్ని నిర్దేశించడం మిడిల్ ఆర్డర్ డ్యూటీ కూడా. కాబట్టి, రేపటి మ్యాచ్‌లో సంజు సామ్సన్ పెద్ద పరుగులు సాధించాల్సి ఉంటుంది. కెప్టెన్ సూర్యకుమార్ గత కొన్ని సిరీస్‌లలో స్థిరంగా ఆటను కనబరచడం లేదు. సమస్య ఏమిటంటే అతను తనకు సాధారణంగా ఉండే షాట్లను కొట్టలేకపోయాడు. అసాధారణ ఆటగాడిగా పేరుగాంచిన సూర్యకుమార్ ప్రస్తుతానికి ఆ షాట్లను కొట్టడానికి ఇబ్బంది పడుతున్నట్లు చూడటం కష్టం. టాప్ ఆర్డర్‌లో అభిషేక్, శుభ్‌మాన్ విఫలమైతే పరుగులు సాధించాల్సి వస్తుంది. సూర్యకుమార్ కూడా నిరంతరం విఫలమైతే, అది పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉంటుంది. మ్యాచ్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడతాడు. కానీ అర్ష్‌దీప్ సింగ్ ఆడటం సందేహాస్పదంగా ఉంది. భారత జట్టు ఆల్ రౌండర్‌ను వదులుకుంటేనే అర్ష్‌దీప్ సింగ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చవచ్చు. అర్ష్‌దీప్ లేకుండా బుమ్రా మాత్రమే ఆడుతున్నట్లయితే, పవర్‌ప్లేలో బుమ్రా 3 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంది. హార్దిక్ 1, అక్షర్ 1, బుమ్రా 3, వరుణ్ 1 కలయికతో భారత జట్టు పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తోంది. ఇందులో హార్దిక్ 2 ఓవర్లు బౌలింగ్ చేయగలడు. అదే సమయంలో, వారు శ్రీలంక మ్యాచ్‌లో పవర్‌ప్లేలో బౌలింగ్ చేయని వరుణ్ చక్రవర్తిని పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తారు. రేపు పవర్‌ప్లేలో వరుణ్ చక్రవర్తి బౌలింగ్ చేసినా చేయకపోయినా, అతను నిలకడగా పరుగులు ఇచ్చి 2-3 మిడిల్ ఆర్డర్ వికెట్లు తీస్తే, భారత జట్టు గెలవడం ఖాయం.

## భారత ఆర్చర్ శీతల్ దేవి స్వర్ణ పతకం

వరల్డ్ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆర్చర్ శీతల్ దేవి స్వర్ణ పతకం సాధించింది. ఈ విజయంతో సరికొత్త చరిత్రను లిఖించింది. సౌత్‌కొరియాలోని గ్వాంగ్జు వేదికగా జరుగుతున్న వరల్డ్ పారా ఆర్చరీ 2025 ఛాంపియన్‌షిప్‌లో మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో శీతల్ దేవి విజేతగా నిలిచి స్వర్ణం పతకం గెలిచింది. పుట్టకతోనే చేతులు లేకున్నా.. శీతల్ దేవి కాళ్లు, నోటి సాయంతో విల్లు విసరగలదు. ఫైనల్లో వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్‌ను శీతల్ దేవి ఓడించింది. ఉత్కంఠగా సాగిన ఈ ఫైనల్లో శీతల్ దేవి 146-143 తేడాతో టర్కీకి చెందిన వరల్డ్ నంబర్ వన్ పారా ఆర్చర్ ఓజ్నూర్ క్యుర్ కీర్తిని ఓడించింది. తొలి రౌండ్ 29-29తో టై కాగా.. రెండో రౌండ్‌లో శీతల్ దేవి మూడు పర్ఫెక్ట్ 10 పాయింట్స్ సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత చివరి వరకు అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. ఆఖరి



రౌండ్‌లోనూ మూడు సార్లు 10 పాయింట్స్ సాధించి విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో శీతల్ దేవి సాధించిన మూడో పతకం ఇది. గతంలో ఆమె దోమన్ కుమార్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం, సరితతో కలిసి మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుచుకుంది. అంతేకాకుండా 2023 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఓస్నూర్ క్యుర్ కీర్తిపై ఎదురైన పరాజయానికి తాజా విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. ఫోకోమెలియా అనే అరుదైన వ్యాధి కారణంగా చేతులు లేకుండా జన్మించిన శీతల్ దేవి ప్రయాణం స్ఫూర్తిదాయకం. 2019లో కిష్త్వార్‌లో జరిగిన యువజన కార్యక్రమంలో భారత సైన్యంలోని రాష్ట్రీయ రైఫిల్స్ ఆమె ప్రతిభను గుర్తించింది. ఆ తర్వాత అభిలాషా చౌదరి, కుల్దీప్ వాధ్వాన్ ఆధ్వర్యంలో శిక్షణను ప్రారంభించింది. తన పాదాలు, నోటిని ఉపయోగించి విల్లును విసరడం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. దాంతో త్వరగానే అంతర్జాతీయ స్థాయిలో ఆడే అవకాశం దక్కింది. ఆసియా పార్ గేమ్స్ 2022లో శీతల్ దేవి రెండు స్వర్ణాలు, ఒక రజత పతకం సాధించింది. పారిస్ పారాలింపిక్స్ 2024లో మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ఈ విజయాలతో ఆమెకు అత్యున్నత క్రీడా పురస్కారమైన అర్జున అవార్డు దక్కింది. బీబీసీ ఎమర్జింగ్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ 2024ను కూడా శీతల్ దేవి గెలుచుకుంది.



# K-ర్యాంప్" మూవీ ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది

## మీకు కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ ఇస్తామని ప్రామిస్ చేస్తున్నా - 'ర్యాంప్ మీట్'లో సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ర్యాంప్ మీట్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

రచయిత రవి మాట్లాడుతూ - సినిమాలో హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులకు బాధగా అనిపిస్తుంది. కానీ ఈ సినిమా హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులు అంత ఎంటర్ టైన్ అవుతారు. అక్టోబర్ 18న మనం ఆ ఎంటర్ టైన్ మెంట్ థియేటర్స్ లో చూడబోతున్నాం. అన్నారు.

ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి మాట్లాడుతూ - నేను కిరణ్ అబ్బవరంతో చేస్తున్న ఫస్ట్ మూవీ ఇది. ఆయన గత చిత్రాల కంటే వంద రెట్లు ఎనర్జీతో నటించారు. డైరెక్టర్ నాని కథ చెబుతున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. కథ చెప్పినదానికంటే ఇంకా బాగా తెరకెక్కించాడు. హీరోయిన్ యుక్తికి కథలో చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రొడ్యూసర్ రాజేశ్ నాో ఫ్రెండ్. కె ర్యాంప్ మూవీ మంచి సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ - కిరణ్ గారితో నేను చేస్తున్న థర్డ్ మూవీ ఇది. ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ ఉంటుంది. నేను బ్యాక్ గ్రౌండ్స్ స్కోర్ చేస్తున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఇప్పటికే రిలీజైన సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇంకా రెండు సాంగ్స్ రిలీజ్ చేయబోతున్నాం. నాకు కంప్లీట్ గా సపోర్ట్ ఇచ్చారు డైరెక్టర్, ప్రొడ్యూసర్. వినోదంతో పాటు మంచి ఫాదర్, సన్ ఎమోషన్ కూడా మూవీలో ఉంటుంది. నరేష్ గారి క్యారెక్టర్ హిలేరియస్ గా వచ్చింది. అన్నారు.

డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ - కిరణ్ అన్న చేసిన మీటర్ మూవీ టైమ్ లో కె ర్యాంప్ కథ చెప్పాను. క మూవీ తర్వాత ఆయన ప్రాజెక్ట్ ఓకే చేశారు. ఈ సినిమా ఫుల్ ఎనర్జీ, ఎంటర్ టైన్ మెంట్ తో ఉంటుంది. నువ్వు ఎంత స్క్రిప్ట్ లో రాస్తే ఎంత పర్ ఫార్మ్ చేస్తా అని కిరణ్ అన్న ఎంకరేజ్ చేసేవారు. హీరోయిన్ క్యారెక్టర్ కూడా అంతే ఎంటర్ టైనింగ్ గా ఉంటుంది. సినిమా బాగా రావాలి అని చెబుతూ నేను సినిమా కోసం ఏది కావాలన్నా ఇచ్చారు మా ప్రొడ్యూసర్స్ రాజేష్, శివ. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. నరేష్ గారికి క్యారెక్టర్ చెప్పేందుకు వెళ్లినప్పుడు భయపడ్డా. ఆయన స్క్రిప్ట్ విని తప్పకుండా చేస్తానని అన్నారు. కె ర్యాంప్ అంటే బూతు మాట కాదు. కె ర్యాంప్ అంటే కిరణ్ అబ్బవరం ర్యాంప్. అది దృష్టిలో పెట్టుకునే కథ రాశాను, సినిమా రూపొందించాను. థియేటర్స్ లో సినిమా చూస్తున్నప్పుడు కూడా కిరణ్ అబ్బవరం ర్యాంప్ అనే అనుకుంటారు. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ పేరు కుమార్. కిరణ్ అన్న పర్ ఫార్మెన్స్, సపోర్ట్ గురించి తర్వాత మరింత డీటెయిల్ గా చెబుతా. అన్నారు.



ప్రొడ్యూసర్ రాజేష్ దండా మాట్లాడుతూ - కె ర్యాంప్ కథను నా దగ్గరకు కిరణ్ గారు పంపించారు. కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. మా సంస్థలో మరో ఎంటర్ టైనర్ అని ఫిక్స్ అయ్యా. ఇలాంటి మంచి కథను నా దగ్గరకు పంపిన కిరణ్ గారికి థ్యాంక్స్. ఈ మూవీ చేస్తున్నప్పుడు నరేష్ గారు ఒక కాంప్లిమెంట్ ఇచ్చారు. జైన్స్ నానితో ఇండస్ట్రీకి మరో త్రివిక్రమ్, హరీశ్ శంకర్ దొరికినట్లే అన్నారు. డైలాగ్స్ అంత బాగా రాసుకున్నారు నాని. ఈ మూవీకి వర్క్ చేసిన ప్రతి ఒక్కరూ కంప్లీట్ ఎఫర్ట్స్ పెట్టారు. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ ఈ మూవీ కోసం డెడికేటెడ్ గా వర్క్ చేశారు. మా సంస్థలో రాబోయో మూడు ప్రాజెక్ట్స్ కు చేతన్ మ్యూజిక్ డైరెక్టర్ గా ఉంటాడు. హీరోయిన్ యుక్తి తన పర్ ఫార్మెన్స్ తో చింపేసింది. రేపు స్క్రీన్ మీద ఆమె పర్ ఫార్మెన్స్ చూస్తారు. అలాగే మా మూవీలో ఓనమ్ సాంగ్ హైలైట్ గా నిలుస్తుంది. నరేష్ గారు మాకు ఒక ఫాదర్ లా సపోర్ట్ చేశారు. ఒక బ్రదర్ తో సినిమా చేసినంత హ్యాపీగా కిరణ్ గారితో మూవీ చేశా. ఆయనతో మళ్లీ మళ్లీ మూవీస్ చేయాలని అనుకుంటున్నా. ఈ దీపావళికి పోటీ ఎంత ఉన్నా మా మూవీ సక్సెస్ మీద పూర్తి కాన్ఫిడెంట్ గా ఉన్నాం. అన్నారు.

హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ - కె ర్యాంప్ మూవీలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో కిరణ్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. అతను నా బెస్ట్ కో స్టార్ అని చెబుతాను. క మూవీతో కిరణ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. కె ర్యాంప్ తో ఆ సక్సెస్ కంటిన్యూ చేయబోతున్నారు. ఈ సినిమాలో చాలా మంచి రోల్ ఇచ్చిన డైరెక్టర్ నాని గారికి, ప్రొడ్యూసర్ రాజేశ్ గారికి థ్యాంక్స్. చేతన్ సూపర్బ్ మ్యూజిక్ ఇచ్చాడు. నా మొదటి సినిమా నుంచి సపోర్ట్ చేస్తూ వస్తున్న మీడియా మిత్రులకు థ్యాంక్స్. అన్నారు.

యాక్టర్ నరేష్ మాట్లాడుతూ - కె ర్యాంప్ కథ విన్నప్పుడు ఇది బ్లాక్ బస్టర్ హిట్ అని చెప్పేశాను. ఈ వేదిక మీద నుంచి కూడా చెబుతున్నా ఇది బ్లాక్ బస్టర్ మూవీ. ఈ సినిమాలో ఏ హైలైట్ గురించి చెప్పాలో తెలియడం లేదు ఎందుకంటే సినిమా మొత్తం హైలైట్ గా ఉంటుంది. ఈ సినిమాతో కిరణ్ స్టార్ గా మరింత ఎత్తుకు దూసుకెళ్తాడు. అతను చాలా హంబుల్. నాకొక సోదరుడిలా అనిపించాడు. హీరోయిన్ యుక్తికి ఈ సినిమా తర్వాత చాలా మంచి పేరు వస్తుంది. అవకాశాలు బాగా పెరుగుతాయి. తను అంత బాగా పర్ ఫార్మ్ చేసింది.

# 'ది ప్యారడైజ్' నుంచి శికంజ మాలిక్ గా కలెక్షన్ కింగ్ మోహన్ బాబు పవర్ ఫుల్ లుక్స్ రిలీజ్

ది ప్యారడైజ్ మోస్ట్ ఎవైటెడ్ చిత్రాలలో ఒకటి, ప్రతి అప్‌డేట్ ఈ సినిమా కోసం ఎక్సయిట్మెంట్ పెంచుతుంది. ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నేచురల్ స్టార్ నాని 'జడల్' గా కనిపించడం సంచలనం సృష్టిస్తోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రంలోని ప్రతి అంశాన్ని చాలా జాగ్రత్తగా రూపొందిస్తున్నారు. ఈ రోజు మేకర్స్ వెటరన్ స్టార్ మోహన్ బాబు 'శికంజ మాలిక్' గా ది ప్యారడైజ్ లో పవర్ ఫుల్ విలన్ పాత్రను పోషిస్తున్నారని అనౌన్స్ చేశారు. ఇది సినిమాపై బజ్ ని మరింతగా పెంచుతుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల చాలా కాలం తర్వాత లెజెండరీ మోహన్ బాబును బిగ్ స్క్రీన్ పైకి తీసుకువస్తున్నారు. పవర్ ఫుల్ విలన్ గా చూపిస్తున్నారు. ఈ పాత్ర విన్న వెంటనే మోహన్‌బాబు గారిని అద్భుతంగా ఆకట్టుకుంది, వెంటనే అంగీకరించారు. తన కోసం రాసిన పాత్ర విన్న తర్వాత దర్శకుడు శ్రీకాంత్ అభిమానిగా మారిపోయారు. మోహన్‌బాబు ఐకానిక్ చారిస్మాను అద్భుతంగా ప్రజెంట్ చేస్తూ రెండు పవర్ లుక్స్ రిలీజ్ చేశారు మేకర్స్. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. మరో లుక్ లో రెట్రో అవతార్ లో సిగార్ కాలుస్తూ భుజంమీద గన్ పెట్టుకొని స్వాగ్ తో నడుచుకుంటూ వస్తున్నట్లు ప్రజంట్ చేసి లుక్ మైండ్ బ్లోయింగ్ గా వుంది. ఈ రెండు లుక్స్ అద్భుతమైన రెస్పాన్స్ తో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవర్, ఇంటెన్సిటీ, స్టైల్‌తో క్రాఫ్ట్ చేసిన ఈ పాత్రలో మోహన్‌బాబు గారి ప్రత్యేకతైన పంచ్ డైలాగ్స్, మానరిజమ్స్ ఫ్యాన్స్‌కి పండగలా ఉండబోతున్నాయి. 'డైలాగ్ కింగ్' ఇమేజ్‌కు తగిన విధంగా ఆయన మెస్మరైజ్ చేయబోతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా 2026 మార్చి 26న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది. ది ప్యారడైజ్ ఇండియన్ సినిమాని ప్రపంచవ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకునే పాన్-వరల్డ్ స్పెక్టకిల్‌గా నిలవనుంది.

# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు

## కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో



రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

# శరవేగంగా లెనిన్ చిత్రీకరణ

## శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే

అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.





# వరలక్ష్మి శరత్ కుమార్, పూజా శరత్ కుమార్, దోస డైరీస్ ప్రొడక్షన్ నంబర్ 1 టైటిల్ సరస్వతి

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ తన కెరీర్‌లో మరో అడుగు ముందుకు వేశారు. నిర్మాతగా, దర్శకురాలిగా మారుతున్నారు. తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ ని ప్రారంభిస్తున్నారు. ఇది చిత్రనిర్మాణ ప్రపంచంలో సరికొత్త ప్రయాణానికి నాంది పలుకుతోంది. ఈ బ్యానర్ పై తొలి చిత్రంగా 'సరస్వతి' టైటిల్ తో ఆసక్తికరమైన థ్రిల్లర్ ను ఈరోజు అనౌన్స్ చేశారు. సరస్వతి టైటిల్ లో 'ఐ' అనే అక్షరం ఎరుపు రంగులో హైలైట్ చేయబడి, సినిమా ఇంటన్సిటీని ప్రజెంట్ చేస్తోంది. టైటిల్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించగా, ప్రకాష్ రాజ్, ప్రియమణి, నవీన్ చంద్ర ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సంగీత సంచలనం థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, ఎ.ఎం. ఎడ్విన్ సకే కెమెరా మ్యాన్. వెంకట్ రాజేన్ ఎడిటర్, సుధీర్ మాచర్ల ఆర్ట్ డైరెక్టర్. ప్రవీణ్ డేనియల్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. సరస్వతి గురించి మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తారు.

# చంద్రబోస్ పాడిన "కానిస్టేబుల్" ఎమోషనల్ పాటను ఆవిష్కరించిన ఆర్.నారాయణమూర్తి

దేశ సరిహద్దులలో జవానులు, దేశం లోపల పోలీసులు ప్రజలను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు శ్రమిస్తుంటారని ప్రముఖ నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణ మూర్తి అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి, హీరో హీరోయిన్లుగా జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్ పై ఆర్యన్ సుభాన్ ఎస్.కె దర్శకత్వంలో బలగం జగదీష్ నిర్మిస్తున్నచిత్రం "కానిస్టేబుల్"" చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలోని ఓ ఎమోషనల్ పాటను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.నారాయణ మూర్తి ఆవిష్కరించారు. ఈ పాటను రామారావు రచించగా, ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ ఆలపించడం ఓ విశేషం. ఈ సందర్భంగా ఆర్.నారాయణ మూర్తి స్పందిస్తూ, "సమాజంలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయం. చట్టాన్ని కాపాడుతూ నిజాయితీగా పనిచేసే పోలీసులు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంటారు. అలాంటి నిజాయితీ కలిగిన ఓ కానిస్టేబుల్ ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని రూపొందించడం అభినందనీయం. ఈ రోజు నేను ఆవిష్కరించిన ఎమోషనల్ పాట మనసును ఎంతగానో హత్తుకుంటోంది. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ ఈ పాటను ఆలపించి రక్తికట్టించారు. నా కళ్ళు చమర్చాయి. వరుణ్ సందేశ్ కు ఇది కమ్ బ్యాక్ చిత్రం కావాలి. కెప్టెన్ అఫ్ ది షిప్ దర్శకుడు. ట్రైలర్, ఈ పాట చూస్తుంటే దర్శక, నిర్మాతల అభిరుచి అర్థమవుతోంది" అని అన్నారు. హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "నేను ఇంతవరకు నటించిన చిత్రాలకు భిన్నంగా ఈ చిత్రంలో నా పాత్ర ఉంటుంది. చక్కటి డ్రామా, ఎంటర్టైన్మెంట్, ఎమోషనల్, సస్పెన్స్ థ్రిల్లర్ గా ఈ చిత్రం ప్రేక్షకులను అలరింపజేస్తుంది. యూనిట్ సమష్టి కృషికి ఈ చిత్రం ఓ మంచి ఉదాహరణగా నిలిచిపోతుంది. అలాగే నా కెరీర్ కు మరో మలుపు అవుతుంది" అని అన్నారు చిత్ర నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, "అక్టోబర్ 10న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. నైజాంలో ప్రముఖ సంస్థ ఏషియన్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలవుతుంది. దాదాపు 500 థియేటర్ల పై చిలుకు థియేటర్స్ లో ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం. మేము ఏదైతే అనుకున్నామో, దానిని స్క్రీన్ పై తీసుకుని రావడంలో నూరుశాతం సక్సెస్ అయ్యాం. ఈ క్రెడిట్ మా టీమ్ అంతటికీ చెందుతుంది" అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ మాట్లాడుతూ., "ట్రైలర్ కి వస్తున్న స్పందన చిత్రంపై మా నమ్మకాన్ని మరింత పెంచింది. ఇప్పటికే 5 లక్షలకు పైగా వ్యూస్, ఒక లక్షకు పైగా లైక్స్ ఈ చిత్రం ట్రైలర్ కు వచ్చాయి. ఈ రోజు విడుదల చేసిన ఎమోషనల్ పాటను చిత్రీకరిస్తున్నప్పుడు లొకేషన్ లోని ప్రజలు నిజమైన సన్నివేశం అనుకుని కన్నీరు కార్చారు. సమాజానికి స్ఫూర్తిదాయకమైన ఇలాంటి చిత్రాలు రావాలని అందరూ కోరుకునేవిధంగా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్ హజరత్, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, గీత రచయిత రామారావు, సహ నిర్మాత కుపేంద్ర పవార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మిట్టపల్లి జగ్గయ్య, నటీ నటులు దువ్వాసి మోహన్, నిత్య, భవ్య, ఇందు తదితరులు పాల్గొన్నారు. ,




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756